# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 12, జనవరి 2025 | 16 పేజీలు


## సాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాం



16లో.. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



# చివరికి నీరేది..

2 లో..

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు తెలంగాణ వరప్రదాయని అయిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో నీళ్లు ఉన్నా సకాలంలో అందించకపోవడంతో రబీ సాగు ప్రశ్నార్థకం మారింది. వానకాలం పంట ఆశించిన స్థాయిలో దిగుబడి రాక నష్టాల్లో మునిగిన రైతులు యాసంగి పంట పైనే ఆశలు పెట్టుకున్నారు.యాసంగి పంట కోసం రైతులు దుక్కులు రెడీ చేసుకుని కాలువ నీటి కోసం ఎదురు చూస్తున్నారు . నార్లు ముదురుతున్న కాలువ నీరు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగునీరు విడుదల చేసి వారబంది పద్ధతిన నీల్లు అందిస్తుండగా అధికారులు రాజకీయ నాయకుల సమన్వయ లోపంతో అవసరం మేర నీరు విడుదల చెయ్యక పోవటంతో రైతులు పలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.

అడుగంటిన బావులు..

చుక్కనీరు లేని వాగులు.

నాటుకు నీటి కరువు..

పంట పండేదెట్లా ..

వరి పొలాలకు అందని నీరు.. ఆందోళనలో రైతాంగం

## దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంది



2 లో..

ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయాల కతీతంగా కలిసి పని చేయాలి

జిల్లాకు నవోదయ పాఠశాల మంజూరు కాబోతుంది

ప్రసాద్ పథకం కింద వేములవాడ అభివృద్ధికి నిధులు

కేంద్ర సహాయక హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం ఏడిఐపి, రాష్ట్రీయ వయోశ్రీ యువజన పథకాల కింద 69 లక్షల 54,900 విలువైన 675 పరికరాలను జిల్లాలోని 322 దివ్యాంగులకు అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు.



## సైడ్ బర్మ్‌ల ప్రమాదాలకు బాధ్యులెవరవుతారో?

### రోడ్డు దిగితే పరలోకానికే.. పట్టించుకోని అధికారులు



**మల్యాల, ప్రభాతవార్త:** ప్రైవేట్ టెలికం సంస్థ కేబుల్ నిర్మాణానికి తారు రోడ్డు పక్కన తవ్వుతున్న గోతులు ప్రమాదానికి హేతువులుగా మారుతున్నాయి, ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం మూలంగా సదరు ప్రైవేటు టెలికం సంస్థ మల్యాల బ్లాక్ నుండి క్రాస్ రోడ్డు వరకు బిటి రోడ్డు పక్కన వేస్తున్న కేబుల్ కోసం తవ్వుతున్న గుంతలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి, రోడ్డు పక్కన తవ్విన కేబుల్ గుంతలను మరమ్మతు అనంతరం నీటితో క్యూరింగ్ చేయకుండానే వదిలి వేయడం వల్ల ఈ రోడ్డు మార్గన వెళ్లే మల్యాల ,పెగడపల్లి మండలాల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

2 లో..

# దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంది









మొదటి పేజి తరువాయి..

సమాజంలో అన్ని అవయవాలు ఉన్న మనమే అనేక సమస్యలకు సతమవుతున్నామని దివ్యాంగుల ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. దివ్యాంగుల ధైర్యం నిబ్బరం ఎక్కువగా ఉంటుందని వాళ్లకు అండగా ఉంటే ఎంతో ధైర్యం అన్నారు. అర్హులైన దివ్యాంగులకు పరికరాలు రాకుంటే దరఖాస్తు చేసుకుంటే అందజేస్తామని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం 1930 మంది దివ్యాంగులకు రెండు కోట్ల 33 లక్షల 47 వేల 768 రూపాయల విలువ గల పరికరాలను దివ్యాంగులకు అందజేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం కరీంనగర్ జిల్లాలో దివ్యాంగులకు పెద్ద క్యాంపు నిర్వహించి 750 మందికి పైగా పరికరాలను అందజేశామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు మహిళా వృద్ధుల సంక్షేమం కోసం 100 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. దివ్యాంగుల వృద్ధుల ఆశ్రమాలకు కేంద్ర పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లి జిల్లాని మరింత అభివృద్ధికి దిశగా ముందుకు తీసుకెళ్దాం అన్నారు. ఐదు సంవత్సరాలలో ఏనాడు కలెక్టరుకు రాలేదని ఏ కార్యక్రమంలో పాల్గొనలేదని గత పాలకులు అధికారులు పిలువ లేదన్నారు. జిల్లాలో అక్రమ భూకబ్జాలపై ఉక్కు పాదం మోపి కొత్త భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులకు తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో నవోదయ స్కూల్ త్వరలో మంజూరు కాబోతుందని అన్నారు ఆలయానికి గతంలో ప్రసాద్ స్కీం కింద నిధులు ఇస్తామని ప్రతిపాదనలు పంపాలని కోరుతూ గత ప్రభుత్వం ప్రతిపాదనలు పంపలేదని అన్నారు. ఈ ప్రభుత్వ ప్రతిపాదనలు పంపిన వెంటనే ఆమోదం కు పంపడం జరిగింది అన్నారు. త్వరలోనే రాజన్న ఆలయాన్ని ప్రసాదు స్కీం లో చేర్చుతున్నామన్నారు . ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు కరీంనగర్ జిల్లాలో గొప్ప స్థాయికి ఎదగడం తన వ్యక్తిగతంగా చాలా సంతోషంగా ఉందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 9 వేలకు పైగా దివ్యాంగులకు ఫించన్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చోరువతో దివ్యాంగులకు ప్రభుత్వ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన వాహనాల పెట్రోల్ ఇక్కడ నుంచే తీసుకునే విధంగా, దీని ద్వారా దివ్యాంగులకు ప్రత్యేకంగా ఆదాయం లభించే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలతో చర్చించి వేములవాడ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను సీ.ఎస్.ఆర్ కింద అభివృద్ధి చేయాలని అన్నారు. పిల్లలకు ఐఐటి, నీట్ శిక్షణ ఇట్టి ఇచ్చేందుకు సహకారం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా గ్రంథాల చైర్మన్ నాగుల సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వికలాంగుల సంక్షేమ అధ్యక్షులు రాము, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజ్యం అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చివరికి నీరేది...

మొదటి పేజి తరువాయి..



రబి సాగు కోసం డిసెంబర్లోనే నీటిని విడుదల చేసినా చివరి ఆయకట్టుకు అందక పోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గొల్లపల్లి మండలంలో సాగు చేసే భూములు 29వేల ఎకరాలు ఉండగా రైతులు 20 వేల ఎకరాలలో వరి సాగు చేస్తున్నారు. అందులో కొంత బావులు, చెరువుల పై ఆధారపడి సాగు చేస్తుండగా ఎక్కువ శాతం రైతులు తెలంగాణ వరప్రాదాయిని అయిన ఎస్సారెస్పీ కాలువ నీటిపై ఆధారపడి పొలాలు సాగు చేస్తున్నారు ప్రభుత్వం వారబంది పద్ధతిలో సాగునీటిని విడుదల చేస్తున్నారు కాలువ నీరు రావడం వల్ల చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు పెరుగుతాయి. మండలంలోని డి64, డి53, డి 83 కింద రైతులు పొలాలు సాగు చేస్తుండగా కాలువ లలో పిచ్చి మొక్కలు పెరిగి కాలువ నీటికి అడ్డం పడుతుండగా వర్షాకాలంలో వర్షాల వల్ల వచ్చిన మట్టితో కాలువలు కూడుకుపోయాయి కొన్ని చోట్ల ఉపాధి హామీ కూలీలతో కాలువలు పూడికలు తీశారు కాలువ నీరు తక్కువగా వస్తుండటం చివరి పొలాలకు నీల్లు అందడం లేదని ఇక పంట పండే వరకు ఏలాంటి పరిస్థితి ఉంటుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువులు, కుంటలు నింపి చివరి పొలాలకు నీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### బొడ్ల గంగాధర్ రైతు అబ్బాపూర్



అబ్బాపుర్, చిల్వాకోడూర్ ల లోని చెరువులు నింపటం వల్ల భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ బావులలో నీళ్ళు పెరుగుతాయి. వాటి ద్వారా పొలాలకు పంట కోతల వరకు ఇబ్బంది ఉండదు ప్రస్తుతం పశువులు త్రాగటానికి కూడా చెరువులో నీళ్ళు లేవు

### గోవిందుల జలపతి రైతు లక్ష్మిపూర్



రంగదాముని‌పల్లి చెరువు నింపడం వల్ల డి 83 కెనాల్ ద్వారా గొల్లపల్లి, వెల్గటూర్, పేగడపెల్లి మూడు మండలాల రైతులకు నిరందించే జీవన ధారం కావున చెరువు నింపి పొలాలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

### రంగదామునిపల్లి చెరువును పరిశీలించిన ఆడ్లూరి

మూడు రోజుల క్రితం రంగదామునిపల్లి చెరువును ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు రైతులకు ఇబ్బంది కలుగకుండా నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు



# సైడ్ బర్మ్‌ల ప్రమాదాలకు బాధ్యులెవరవుతారో?

మొదటి పేజి తరువాయి..





గుంతలు తీసి కేబులు అమర్చుకున్న సదరు సంస్థ ఇప్పటి విధంగానే రోడ్డును తిరిగి ప్రమాదాలకు గురికాకుండా మరమ్మతు చేపట్టాల్సి ఉండగా అటువంటి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా గాలికి వదిలి వేయడం వల్ల, ఈ దారిలో ద్విచక్ర వాహనదారులు తోపాటు పలు భారీ వాహనాలు కూడా ఎదురుగా వచ్చే వాహనాల వల్ల రోడ్డు దిగితే సైడ్ వర్మ లు మరమ్మతు లేక కృంగిపోయి ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి,, అంతేగాకుండా దుమ్ము దులితో ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించకుండా పోవడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది, ముందే ఇరుకు రోడ్డు తో ఇబ్బంది పడుతున్న వాహనదారులకు ప్రైవేట్ టెలికం సంస్థ చేపడుతున్న పనుల వల్ల మరింత ఇబ్బందికరంగా మారింది, అంతేకాకుండా పెగడపల్లి నుండి తక్కలపల్లి వరకు నూతనంగా డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ ఎటువంటి అనుమతులు లేకుండా ఆ సంస్థ రోడ్డును నిబంధనలకు వ్యతిరేకంగా తవ్వి నష్టపరిచారని కాంట్రాక్టర్ కూడా మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ రోడ్డు పక్కన సైడ్ బర్మ్ లు ధ్వంసం అయినందున దానివల్ల ప్రమాదాలకు ఎవరు బాధ్యులని,, ఇప్పటికైనా వాటిని ఎప్పటి విధంగా మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెఏసి జిల్లా అధ్యక్షులు గోగుల రమేష్ హాజరై వడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తొలిసారి సవాల్ చేసిన ఉయ్యాల వాడ నర్సింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోనూ, పోరాటంలోనూ, మరణంలోనూ స్నేహితుడి వెంట నిలిచిన



వీరుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. మహానీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గండి కోట రవి, మండల అధ్యక్షులు దండుగుల అంజి, జిల్లా కోశాధికారి సూర ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు దండుగుల నవీన్, మండల సీనియర్ నాయకులు అల్లెపు రాములు, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు శివ రాత్రి లక్ష్మణ్, దండుగుల రాజు, మాల మహానాడు మండల అధ్యక్షులు మందల శ్రీనివాస్ తదితరులున్నారు.

# కృష్ణవేణిలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



మండలంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు హిల్‌ఫోర్ట్ హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగ రంగ వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని పదవ తరగతి 2024 ఫలితాలలో రామగిరి మండలం లోనే 10/10 జిపిఏ సాధించిన కృష్ణవేణి విద్యార్థి కొలిపాక కృష్ణ మనోహర్ కి 10,116 క్యాష్ బహుమతిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు. పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గుల వేశారు. అదే విధంగా సంక్రాంతి పండగ యొక్క విశిష్టత లో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు. విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు వంద మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి 516, ద్వితీయ బహుమతి 316, తృతీయ బహుమతి 216 లతో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులు 116 రూపాయలు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్ జి త్రీ జనరల్ మేనేజర్ సతీమణి, సింగరేణి సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ రావు, ఎస్ ఓటు జిఎం సతీమణి గీతా రాణి, కలవచర్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్, మాజీ జెడ్పిటిసి గంట పద్మ వెంకట రమణ రెడ్డి, సేవా సెక్రటరీ మల్లీశ్వరి, సేవా జాయింట్ సెక్రటరీ ఉమా దేవి, సేవా మెంబర్ అశ్విని లచే ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కాకతీయ పాఠశాలలో ఘనంగా సంక్రాతి సంబరాలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్ లోని శ్రీ కాకతీయ పాఠశాలలో ముందస్తు సంక్రాతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదిస్తూ, భోగి మంటలు ఏర్పాటు చేసారు. కొత్తబియ్యం తో నైవేద్యం వండి దేవుడికి సమర్పించారు. పిల్లలు, పెద్దలు అందరూ కలసి ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ వెలిశోజు శ్రీధర్ మాట్లాడుతూ సంక్రాతి మూడు రోజుల పండుగ అని మొదటి రోజు భోగి, రైతులు పండించిన పంట చేతికి వచ్చి భోగ భాగ్యాలు అనుభవించాలని, సంక్రాంతి సకల శుభాలు కలగాలని, కనుమ రోజు గోవులను పూజించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 1516, రెండవ బహుమతి రూ.1000, మూడవ బహుమతి గా రూ.516 మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం లో మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఈనెల 18 న జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

**వివరాలను ప్రకటించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ఈనెల 18 తేదీ నుండి 19 తేదీ వరకు వేములవాడలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి తెలిపారు. వేములవాడ పట్టణంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే పురుషుల జట్టు సెలక్షన్ పోటీలు నిర్వహిస్తామని, ఈ పోటీల్లో అత్యధికంగా క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన జట్లు అదిలాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో రాములు, అనిల్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు

## శుభోదయ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

తంగళ్ళపల్లి,జనవరి 11,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి, విద్యార్థులు రకరకాల ముగ్గులు వేయడంతో పాఠశాలలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. భారతీయ పండుగలలో సంక్రాంతి పండుగ ముఖ్యమైందని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ మాధవి లతారెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ ,ఉపాధ్యాయులు సరిత, కవిత, కీర్తన, వాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణా శాఖ అధికారి వి,లక్ష్మన్ ఆదేశాల మండల కేంద్రములో రోడ్డు భద్రత పై శనివారం వాహనదారులకు అవగాహన కల్పించారు .పిల్లలు ప్రయాణించే పాఠశాలలకు సంబంధించిన వాహనాల డ్రైవర్స్ కి రోడ్డు భద్రతా, ప్రయాణం, పిల్లల పట్ల జాగ్రత్త, గురించి వివరించారు . అదేవిదంగా రోడ్డుపై ప్రయానిస్తున్న ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే కలుగు ఇబ్బందులు , చట్టరిత్యా తీసుకునే చర్యల గురించి వివరించారు . అనంతరము ఇల్లంతకుంట తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ బస్సు స్టేషన్ నందు ప్రయాణికులను చేరవేసే ఆటోరిక్షా వారికి తగు సూచనలు తెలిపారు. రోడ్డుపైన వాహనం నడుపు సమయములో చాల జాగ్రత్తగా , నిదానముగా రోడ్డుపైన వెళ్లే ఇతర వాహనాలకు ఇబ్బంది కలుగకుండా ప్రయానికులను ఇంటికి చేరవేయాలని తెలిపారు .మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ, తోటి ప్రయానికులతో ముచ్చటిస్తూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు . ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు మోటారు వాహన తనిఖీ అధికారి జి. వంశీకృష్ణ సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి రజని దేవి , పృథ్వీరాజ్ వర్మ , కానిస్టేబుల్ ప్రశాంత్ , ఎల్లయ్య , ఆటో యూనియన్ అధ్యక్షులు పి, సాయిలు ఇమ్రాన్,రవి,కంట్రోలర్ లక్ష్మీ నారాయణ మండల ప్రజలు పాల్గొన్నారు .



## నేరాలు-దారుణాలు

### గడ్డి మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన ముత్తర్ల హనుమయ్య(73) అనారోగ్యంతో బాధపడుతూ నయం కాకపోవడంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొన్ని రోజుల నుండి ఆస్తమా, టీబీ వ్యాధితో బాధపడుతున్న హనుమయ్యను కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రులలో చికిత్స చేపించినా నయం కాకపోవడంతో జీవితం పై విరక్తి చెంది శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగాడు గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం నాడు మరణించాడని భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు

### ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి రైతు మృతి

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన కస్తూరి బాపన్న 47 సంవత్సరాల వయసు గల వ్యక్తి శనివారం రోజు ఉదయం సమయంలో వ్యవసాయ పనుల నిమిత్తం తుంగూరు గ్రామ శివారులో గల పొలానికి వెళ్లగా కాలువ ద్వారా నీరు వస్తున్నాయా, లేదా అని చూసుటకు వెళ్ళి, ఒడ్డు వెంబడి నడుచుకుంటూ వెళుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి నరిగె తిరుపతి యొక్క వ్యవసాయ బావిలో పడి ఈత రాకపోవడం వల్ల చనిపోవడం జరిగింది అని తన భార్య అయిన కస్తూరి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీర్పూర్ ఎస్సై కుమారస్వామి తెలియజేసినారు.

## శ్రీపాదరావు క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లు

రామగిరి ప్రభాతవార్త :



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తు న్న శ్రీపాద రావు స్మారక మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ రెండవ రోజు శనివారం గెలుపొందిన వివరాలు. మొదటి మ్యాచ్ భవానీ 11 జట్టు మీద లద్నాపూర్ జట్టు విజయం సాధించింది . రెండోవ మ్యాచ్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నాగరాజు జట్టు మీద పోలార్ట్ 11 మంథని జట్టు విజయం సాధించింది . మూడవ మ్యాచ్ చక్ దే జట్టు మీద అల్ రహీహిం మంథని జట్టు విజయం సాధించింది. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు షీల్డ్ లు బహూకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ,మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీపాద కప్ కమిటీ ఆర్గనైజర్ బర్ల శ్రీనివాస్,మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,శ్రీపాద కప్ ఆర్గనైజర్ మోత్కూరు అవినాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడిఇకి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనికి ఇటీవల బదిలీపై వచ్చిన విద్యుత్ శాఖ ఎడిఇ వెంకటేశ్వర్లును ఇప్టా ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి స్వామి, ఎపిఎంఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేజిక్ రాజా, కోల్ ఇండియా స్థాయి క్రీడాకారుడు, కళాకారుడు చంద్రపాల్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గోదావరిఖని ప్రాంతవాసి అయిన ఆయన ఉద్యోగ రిత్యా వివిధ ఏరియాల్లో పలు విధులు నిర్వహించినప్పటికి, తిరిగి ఇక్కడికి బదిలీపై రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

### సఫాయి కార్మికులకు సవరించిన వేతనాలను చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో సులభ్ కాంప్లెక్స్‌లలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సవరించిన వేతనాలను కాంట్రాక్టర్ చెల్లించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణిలో పని చేస్తున్న సఫాయి కార్మికులకు యాజమాన్యం అక్టోబర్ 2024 నుంచి ప్రభుత్వ జిఓ నెంబర్ 108ని సవరించి వేతనాలు సవరించిందని, దీని ప్రకారం జోన్ 1లో ఉన్న రామగుండం రీజియన్‌లో పని చేస్తున్న వారికి రూ.631.85 పైసలు చెల్లించేందుకు యాజమాన్యం అక్టోబర్‌లో ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

# శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో పాఠశాలలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, పాఠశాల పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు హరిస్మరణ రెడ్డి, సహాయ కార్యదర్శి బొడ్ల శ్రీనివాస్, సభాధ్యక్షులు, ప్రబంధకారిణి అధ్యక్షులు వేముల రవికిరణ్, రాజాగంగాధర్‌లు జ్యోతి ప్రజ్వలన చేయగా, చిన్నారుల నృత్య ప్రదర్శనలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలను, ఆచరణలను విద్యార్థులు యువత పాటించాలన్నారు. సనాతన ధర్మ గొప్పతనాన్ని వివేకా నందుడు విపశాలలో చూయించిన మన సంస్కృతీ, సాంప్రదయాలు, విలువలు, బంధాలను, కులమతాలలకు అతీతంగా మంచి మనుషులుగా ఎలా ఉండాలో మంచి మనుషులుగా ఉండి గొప్ప మనుషులుగా ఎలా కావాలో చెప్పాడన్నారు.



వివేకానందుని ఆదర్శం తోనే దేశంలోనే విద్యాభారతీ పాఠశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వివేకానందుడిని ఆదర్శంగా కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు మంచి మార్గంలో నడుస్తూ మిగితా వారికి ఆదర్శంగా నిలుస్తూ ఉన్నత విద్యను సంపాదించుకోవాలని, చెడుమార్గంలో వెళ్లకూడదన్నారు. యువత గంజాయి, సారా వంటి వ్యసనాల బారిన పడే అవకాశం ఉందని, అలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండలన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో వివేకానందుని జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్‌లతో పాటూ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక శివసాయి ఫంక్షన్ హాల్‌లో సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, యూనియన్ వ్యవస్థాపకులు కోడూరి ప్రకాష్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సమస్యలపై సుధీర్ఘంగా చర్చించి కొన్ని అపరిష్కృతంగా ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృషి ్టకి, మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం జిల్లా, డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సాల మ్రన్‌రాజ్, బండ రాజనీర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం, సదయ్య, ఉపాధ్యక్షులుగా కె.రాంబాబు, కోశాధికారి శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. జగిత్యాల డివిజన్ అధ్యక్షులుగా సతీష్, కార్యదర్శిగా మధుకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండి రమేష్, వైస్ ప్రెసిడెంట్ కిష్టయ్య, కోశాధికారి శ్రీకాంత్, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షులుగా దేవరాజు, కార్యదర్శిగా శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, వైస్ ప్రెసిడెంట్‌గా సాగర్, కోశాధికారి భూమేశ్వర్, సిటీ సర్కిల్‌గా అధ్యక్షులుగా సతీష్, కార్యదర్శిగా చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమార్‌యాదవ , వైస్‌ప్రెసిడెంట్‌గా తేజేశ్వర్, క్యాషియర్‌గా శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవీ కళ్యాణం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కమిటీ అధ్యక్షులు రాజేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బోయిని సత్యనారాయణరావు, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయరకులు పుప్పాల ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు పెరుమాళ్ల సత్యనారాయణ, కిసాన్ సెల్, బీసీ సెల్ మండలాధ్యక్షులు నర్సయ్య, లింబాద్రి, రవీందర్‌రెడ్డి, చిట్టిబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మహనీయుల్లారా జయంతి మాసోత్సవాలు

భీమారం, ప్రభాతవార్త



మండల కేంద్రలో జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్, జిజియాబాయ్, రామ బాయ్ అంబేడ్కర్ మహిళా మహనీయురాల్లా జయంతి మాసోత్సవాలు బామ్ సేఫ్, భారతీయ యువమోర్చ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బామ్ సేఫ్ జిల్లా ఇంచార్జీ రెవెల్లి రవీందర్, మెట్‌పల్లి డివిజన్ ఇంచార్జ్ ప్రధాన వక్త నల్ల పురుషోత్తం, బీవైఎం రాష్ట్ర అధ్యక్షులు దయ్య రఘువీర్ మాట్లాడుతూ మహిళలకు ఎంతో ప్రేరణ దాయకమని, వారి ఆలోచన విధానంలో మహిళలు ముందుకు వెళ్లాలన్నారు. సమానత్వంతో ముందుకు వెళ్లాలని కోరడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులకు, మహిళా సంఘాల నాయకులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దండి భూమయ్య, గుగ్గిళ్ల రవిగౌడ్, పిట్టల నారాయణ, బద్దం వినయ్, గంగనర్సయ్య, గణేష్, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

## లాల్ బాహుద్దూర్ శాస్త్రి వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



మాజీ ప్రధానమంత్రి దివంగత లాల్ బాహుదూ ్ధర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘన నివాళులర్పించారు. పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ అని నినదించి నీతి వంతమైన పాలనా అందించిన గొప్ప వ్యక్తి లాల్ బహుద్ధూర్ శాస్త్రి కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, కార్యదర్శి రాజోజు సందనందాచారి, అక్భర్, ముల్క ప్రసాద్, రియాజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైయం అధ్యక్షుడు సాయిచంద్‌కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యాలయంలో శనివారం భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షులు కలాల సాయిచందను కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, పాఠశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## సామాజికవేత్త కటుకం గణేష్ ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా కోరుట్ల సరస్వతీ శిశుమందిర్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత, ప్రాణదాత కటుకం గణేష్‌కు కోరుట్ల ఎమెమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో 2007సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికి 17సంవత్సరాల్లో 4250మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ అభినందనీయమన్నారు. ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బోడ్ల శ్రీనివాస్, హరిస్మరణరెడ్డి, డాక్టర్ వేముల రవి, కిరణ్, నీలి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కూడార్రై ఉత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కుడార్రై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, తిరుప్పావై సేవ, కలశపూజ చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎం.విక్రమ్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆండాళ్ గోష్టి సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో ఇటీవల పలువురు మృతి చెందగా వారి కుటుంబాలను కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామరి ్శంచారు. బాల్కొండ మాజీ ఎమెమ్మెల్యే ఈరవత్రి అనీల్ మామ, పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు వాసం భూమానందం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుడ్ల మనోహర్ తల్లి గంగు, సాయిబాబా దేవస్థానం మాజీ చైర్మెన్ అల్లాడి రామేశంలు ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మున్సిపల్ వార్డు కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, నాయకులు తదితరులున్నారు.

# అలిశెట్టి రచనలు...అక్షర కర దీపికలు

## ప్రముఖ సినీ నటులు బలగం సత్తన్న

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కళాశ్రీ సాహితీ వేదిక జగిత్యాల జిల్లా అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో శనివారం రోజున స్థానిక శ్రీ సుఖీభవ హాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి కార్యక్రమంలో అలిశెట్టి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినీ నటుడు బలగం సత్తన్న మాట్లాడుతూ అలిశెట్టి రచనలు అక్షర దీపికలు అని కొనియాడారు. జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ కళలకు కళాకారులకు, సాహితీ వేత్తలకు జగిత్యాల నిలయం అని, పీడిత ప్రజల పక్షాన అలిశెట్టి రచనలు కొనసాగాయని ఇక నుండి తెలంగాణ ప్రభుత్వం అలిశెట్టి పేరు మీద అవార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కోరుతున్నామని అన్నారు. తెలంగాణ అలిశెట్టి రాష్ట్ర స్థాయి పురస్కారాలను డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, డాక్టర్ పొన్నం రవిచంద్ర, గాయకుడు మురళి మధు, డాక్టర్ రాధ కుసుమ, డాక్టర్ డి. వాణి, మాదారపు వాణిశ్రీ లకు బలగం సత్తన్న, చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మన్ చేతుల మీదుగా అందజేశారు. కవులు కళాకారుల పాటలు, కవిత గానం అలరించాయి. చిన్నారి సేజల్ సాన్వి భరత నాట్యం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రోగ్రాం కన్వీనర్ ఏ వి ఎన్ రాజు, సంధాన కర్తలు మద్దెల సరోజన, అయిత అనిత, లక్కరాజు శ్రీ లక్ష్మీ, ఉజగిరి జమున, డాక్టర్ చిందం అంకారపు సునీత, శ్రీరామోజు సంగీత, ఓదెల గంగాధర్, భోగ అశోక్, మాడిశెట్టి శ్రీనివాస్, కాసు మహేందర్ రాజు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, కొమురవెల్లి లక్ష్మీ నారాయణ, రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐమాక్స్ లైట్స్ ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఘనంగా ప్రారంభోత్సవం చేసినారు. మండలంలోని తుంగూరు గ్రామ ఎస్సి కాలనీ ,10వ వార్డ్ లో మరియు కందెనకుంట గ్రామంలో నిజామాబాద్ ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ ఎంపీ ఫండ్ ద్వారా మంజూరైన ఐమాక్స్ లైట్లు ప్రారంభోత్సవ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ భవిష్యత్తు లో బీజేపీ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అతి చిన్న మండలం అయిన అభివృద్ధిలో చాలా వెనుకబడిందని అభివృద్ధియే తమ లక్ష్యం అని మండలంలో బిజెపి కార్యకర్తలు చాలా కష్టపడి పని చేస్తున్నారని భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీర్పూర్ మండలంలో బిజెపి పార్టీ జెండా ఎగరవేయలని కార్యకర్తలకు ఎటువంటి కష్టం ఉన్న తను ఎప్పుడు అండగా ఉంటానని స్థానిక సంస్థలలో పోటీ చేయాలనుకునే కార్యకర్తలు ఇప్పటినుండే తమ గ్రామాలకు సంబంధించి అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కావాలని ప్రజలలో తిరుగుతూ ప్రజల మధ్య మమేకం కావాలని స్థానిక సంస్థల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ తరపున పోటీ చేసే కార్యకర్తలకు అండగా ఉంటామని తెలియజేశారు. బీర్పూర్ మండలం బిజెపి మండల అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన ఆడెపు నరసయ్య ను , విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన బండారి రవిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, బీర్పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్, మాజీ



సర్పంచ్ శిల్ప రమేష్, శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సామాజిక సేవకులు బిజెపి నాయకుడు ఒగుల అజయ్,మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మణ్,,బందారి రవి, మాజీ సర్పంచ్ గంగరాజం, మాజీ వార్డ్ మెంబర్ రాజన్న, ఉయ్యాల స్వామి,కటిక రెడ్డి సతీష్,మాజీ వార్డ్ మెంబర్ కొమ్మే నర్సయ్య, బూట్ల మార్కండేయ మెరుగు గంగాధర్,సతీష్ మరియు స్థానిక గ్రామ సభ్యులు మరియు నాయకులు వేపుడు మండల బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ర్పూర్ బిజెపి మండల అధ్యక్షులుగా 2 వ సరి ఎన్నికైన ఆడేపు నర్సయ్య

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన ఆడేపు నరసయ్య మరోసారి బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షులుగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు ప్రకటన ద్వారా తెలియజేశారు. అధ్యక్షులుగా నియామకం అయిన ఆడేపు నరసయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ బీర్పూర్ మండలంలో బిజెపి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేర వేయటంలో కృషి చేస్తానని, తెలిపారు తన పై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించి నియామకానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ , జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొరపల్లి సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, కి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు తెలియజేశారు. బీర్పూర్ పర్యటనలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మండల అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన నరసయ్యను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీర్పూర్ మండలంలో బిజెపిని మరింత బలపాతం చేయాలని తెలిపారు. నరసయ్య నియామకం పట్ల మండల బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## సెల్ ఫోన్ అప్పగింత

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బత్కేపల్లి గ్రామానికి చెందిన పోరండ్ల అజయ్ అనే వ్యక్తి సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సి.ఇ.ఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి పోయిన సెల్ ఫోను గుర్తించి శనివారం అందజేసినట్లు ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపారు.

## మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సారంగపూర్ ప్రభాత వార్త :



మండలం లో నీ పోచంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ దుబ్బయ్య సోదరి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శనివారం మాజీ మంత్రి వర్యులు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు అనంతరం పెంబట్ల గ్రామంలో మాజీ సర్పంచ్ లింగన్న మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట . మాజీ సర్పంచులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమాజ హితం కొరకు రుద్రూర్ నుండి ధర్మపురి కి పాదయా త్ర

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బోధన్ కు చెందిన వ్యాపార వే త్తబచ్చు రాము , సతీమణి రమాదేవి, సమాజ హితం కోసం వారి బృందం తో కలిసి రుద్రూర్ నుండి ధర్మపురి కాలినడకన వచ్చారు. ఇలా రావడం ఇది రెండో సారి వారిని జగిత్యాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటగిరి మురళిసన్మానించారు, ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ సమాజంలో అందరూ బాగుండాలి అందులో మనం బాగుండాలి అంతేకాకుండా సమాజంలో అతివృష్టి అనావృష్టితో ప్రజలు ఎలాంటి నష్టాలు జరగకుండా, అలా అలాగే కరోనా వైరస్ లాంటి ప్రాణాంతక వైరస్లు ,వ్యాధులు రాకుండా సమాజ హితం కోసం పాదయాత్ర చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.వీరి వెంట బచ్చు రవ బచ్చు ,రమాదేవి, కోటగిరి రాజేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## శ్రీ ధన్వంతరి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం చింతకుంట చెరువు సమీపంలోని, సూర్య భగవాన్,ధనలక్ష్మి, సహిత శ్రీ ధన్వంతరి దేవాలయంలో, ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం వారు ఈరోజు 27వ పాశురం, చదివి కడారై ఉత్సవం నిర్వహించారు. అంగరంగ వైభవంగా మాతలు కూడారై నోము జరుపుకున్నారు. ఈ కూడారై వ్రతాన్ని స్త్రీ వ్రతం అని, కాత్యాయని వ్రతం అని అంటారు. ఈ వ్రతం చేయడం వల్ల విష్ణుమూర్తి యొక్క సంపూర్ణ అనుగ్రహం పొందుతారు. ఆలయ ప్రధాన అర్చకులు చిలకముక్కు నాగరాజు గారు, వారి బృందం వ్రతాన్ని చక్కగా జరిపారని, అనంతరం గోదా రంగ నాయకుల కళ్యాణం వైభావంగా జరిగిందని, నిర్వాహకులు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు ని సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షురాలు పాల్తేపు అరుణ, కార్యదర్శి నార్ల రజిని, కోశాధికారి క్యాస లక్ష్మి, పి ఆర్వో పాత రాధ, ఆలయ ఫౌండర్ డాక్టర్ రాజన్న, ఆలయ అధ్యక్షుడు పాల్తేపు శంకర్, ఆలయ ధర్మకర్త తవుటు రామచంద్రం, మాతలు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

-పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాలటౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమం ను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, అదనపు రెవెన్యూ కలెక్టర్ లత, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, కాంగ్రెస్ నాయకులు, వడ్డెర సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి, జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి యాదగిరి, తిరుపతి, మహేశ్, యాదగిరి, శంకర్, రాజ్ నర్సయ్య, రాజేందర్, ఎల్లేశ్, వడ్డెర సంఘ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి అధికారకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఎమ్మెల్సీ హర్షం వ్యక్తం చేశారు.స్వాతంత్ర సమరయోధులలో ఎవరి పాత్ర ఏంటి అనేది సమాజంలో తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వడ్డే ఓబన్న జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడంతో స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పాత్ర వారి పోరాటం అనేది సభ్య సమాజానికి మనం తెలియపరిచినట్లు అవుతుందన్నారు.శ్రమకు ప్రతిరూపం వడ్డెరులు అని చెప్పక తప్పదన్నారు.భవన నిర్మాణ రంగంలో ప్రధాన పోషిస్తున్నది ఒడ్డెర సమాజం అని, వారి కులవృత్తి పరంగా శ్రమపై ఆధారపడుతున్నారని అన్నారు. వడ్డెర జాతి కులస్తులకు భవన నిర్మాణ కార్యక్రమంలో వారిది ప్రధాన పాత్ర వారికి మైనింగ్ లో కానీ ప్రభుత్వ పరంగా ప్రత్యేక పర్సంటేజ్ కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఉయ్యాల వారి నర్సింహా సైన్య అధ్యక్షునిగా బ్రిటిష్ వారితో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలలో కుల సంఘ సభ్యులతో పాటు అధికారులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ లో పోస్ట్ ఆఫీస్ సేవలు

చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ తెలిపారు, గ్రామంలో పోస్ట్ ఆఫీస్, బ్యాంకు సేవలను అందుబాటులో లేనందున గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి కొత్తగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఏర్పాటు కోసం తాజా మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అధికారులకు విజ్ఞప్తి చేయగా నర్సింగాపూర్ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది రాజు,రమ్యశ్రీ, టిఆర్ఎస్ నాయకులు బైరగోని రమేష్ గౌడ్ నాయకులు నరేష్, తిరుపతి రెడ్డి, ఎల్లారెడ్డి, మహేష్, దేవయ్య, రాజు పాల్గొన్నారు

# విద్యతో పాటు క్రమశిక్షణ ముఖ్యమే

కథాలపూర్ ప్రభాత వార్త:
విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధ్యాయులు క్రమశిక్షణ నేర్పించాలని మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు. కథాలాపూర్ మండల కేంద్రం లో శనివారం కళాధారా పబ్లిక్ స్కూల్ లో పాఠశాల 2025 సంవత్సార క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు అనంతరం సీఐ మాట్లాడుతూ పెరుగుతున్న కాలానుగుణంగా పిల్లల అలవాట్లు మారుతున్నాయని డ్రగ్స్ గంజాయి లాంటివాటిని అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకుంటు న్నారని కాబట్టి విద్య తో పాటు క్రమశిక్షణ నేర్పడం ఎంతో అవసరమని రాబోయే రోజుల్లో భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్న ఈ తరగతి గది లోనే ఉపాధ్యాయులు విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పించాలని ఆయన కోరారు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు భవిష్యత్తుకు ఉపయోగపడే మంచిమాటలు నేర్పించాలని సీఐ సూచించారు పాఠశాల చైర్మన్ గడ్డం భూమ రెడ్డి మాట్లాడుతూ దూరప్రాంతాలకు వెళ్లి చదివే ఇబ్బంది లేకుండా చదువు.ఆటపాటలతో పాటు మంచి క్రమశిక్షణ ఇవ్వడానికి నిష్ణాతులైన అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యానం స్తున్నమన్నారు. ఈసంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీ వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుతులను చైర్మన్ భూమారెడ్డి.డైరెక్టర్ దివాకరరెడ్డి .మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య లు గెలుపొందిన వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో రుద్రంగి .కతలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చెలుకల



తిరుపతి. పూండ్ర నారాయణరెడ్డి.మాజీ ఎంపీపీ నాంపల్లి లింబద్రి. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగరాజు మాజీ ఎంపీటీసీ లు బొడ్డు బాలు.జలెందర్.మాజీ సర్పంచులు రెడ్డి. గాండ్ల స్వామి.మల్లేశ్ యాదవ్ స్వామి రెడ్డి.నాయకులు గుండరపుగంగాధర్.సంజీవరెడ్డి కల్లెడ శంకర్ మహిళ నాయకురాలు గుండోజి స్వప్న. పాఠశాల ప్రిన్సిపాల్ కమలాకర్ ఉపాధ్యాయ బృందం తదితరుల పాల్గొన్నారు

## లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం.
మెట్‌పల్లి , ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమర యోధుడిగా, మాజీ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి అన్నారు. భారత దేశ మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా సందర్భంగా నివాళులర్పిస్తూ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై జవాన్, జై కిసాన్ అంటూ ఆయన ఇచ్చిన పిలుపు నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉందన్నారు. ఆయన తీసుకున్న ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు దేశాన్ని శిఖరాగ్రాన నిలిపాయన్నారు. నేడు లాల్ బహదూర్ శాస్త్రి సేవలు దేశానికి ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు. సత్యాగ్రహమే ఆయుధంగా.. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్య్రం సముపార్జించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీతో కలిసి అనేక ఉద్యమాలు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. స్వాతంత్య్ర సంగ్రామంలో చురుకుగా పాల్గొన్న లాల్ బహదూర్ శాస్త్రి దేశం కోసం సర్వం త్యజించి, నిజాయితీగా పనిచేశారని అన్నారు. మహనీయులు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రధానంగా ఉన్నప్పుడు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ వంటి ఎన్నో ఉద్యమాలు అహింసా మార్గంలో చేపట్టి బ్రిటీష్ వారిని దేశం నుండి పారద్రోలారన్నారు. ఆ మహనీయుల నిస్వార్థ సేవలు, త్యాగాల ఫలితంగా మనమీనాడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలు గుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మంచి ఆలోచనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, కోఆప్షన్ సభ్యులు పన్నాల మాధవరెడ్డి, నాయకులు నాయిని సురేష్, తిమ్మాపూర్ గ్రామ సింగిల్ విండో చైర్మన్ శ్రావణ్, నాయకులు జాజాల రాజగోపాల్, బుర్ర మహేందర్ గౌడ్, పొన్నాల ఎలేష్, ఎండీ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


మెట్ పల్లి, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి
మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి కోరుట్ల సర్కిల్ పరిధిలోని ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సంక్రాంతి పండుగ వేళ,సెలవులకి ఊరెళ్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని మెటుపల్లి, కోరుట్ల (ఇంచార్జి) సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి అన్నారు.మెట్పల్లి పట్టణంలో ని సిఐ కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో సిఐ నిరంజన్ రెడ్డి ప్రజలకు పలు జాగ్రత్తలు ,సూచనలు తెలియచేశారు.ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయల్ 100 కి సమాచారం అందించాలి. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పై విధంగా పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని మెట్పల్లి సిఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలం లోని వేంపేట గ్రామంలో మారు నరేందర్ రెడ్డి కుమారుడు డిగ్రీ విద్యార్థి సిద్దార్థ గత సోమవారం ఆత్మ హత్య చేసుకోగా.. వారి కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి,సురేందర్ రెడ్డి,నల్ల తిరుపతి,ఎల్లల రాజలింగం,మారంపెల్లి రమేశ్, పెంటపర్తి శ్రీను,తుమ్మల లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం

టీ పెన్షనర్స్ ఆవిర్భావ దినోత్సవంలో రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్.
జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:

పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యులకు 2025 డైరీలను,క్యాలెండర్లను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి,హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.116 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రిటైర్మెంట్ ప్రయోజనాలు ఇచ్చేలా,సీ.వి.పి.మినహాయింపు కోర్టుకు వెళ్లని వారికి సైతం వర్తింపజేయాలని హైకోర్టును ఆశ్రయించామన్నారు.45 రోజుల్లో ప్రయోజనాలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలిసి పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం విన్నవించగా,సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, మహిళా కార్యదర్శి బి.కరుణ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి యాకూబ్,కార్యదర్శి వీరారెడ్డి,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు ,ఉప్పుగల్ల మురలీధర్,ఎం.డి.ఇక్బాల్,విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఎంపీ అరవింద్‌ను కలిసిన పట్టణ అధ్యక్షుడు రమేష్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:




హైదరాబాద్ తన నివాసంలో పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ మర్యాదగా పూర్వకంగా కలవడం జరిగింది రెండోసారి బిజెపి మెట్పల్లి పట్టణ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపాను రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

## విజయ్ సాయి హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరెస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ మన సంస్కృతి ఆచారాలు పండుగ విశిష్టతలను విద్యార్థులకు తెలిసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ సంక్రాంతి సంబరాలలో డైరెక్టర్ శ్రీరామ్ భూపాల్ గౌడ్ ఉపాధ్యాయ బృందం విద్యా ర్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ మండల బిజెపి అధ్యక్షునిగా మల్యాల మారుతి

కథలాపూర్ ప్రభాతవార్త:



కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన మల్యాల మారుతిని కథలాపూర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు శనివారం జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ప్రకటించారు . కాగా మల్యాల మారుతి క్రితం జగిత్యాల జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా కథలాపూర్ మండలం బీజేవైఎం అధ్యక్షునిగా పార్టీకి ఎన్నో సేవలు అందించారని ఆ సేవలను గుర్తించి ఈరోజు కథలాపూర్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు వారి పేర్కొన్నారు నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన మల్యాల మారుతి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో కథలాపూర్ మండల అధ్యక్షునిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణకు బిజెపి నాయకులు చిన్నమనేని వికాస్ రావు కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ నియమాకం పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు

# తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**
**- నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని , వారి జీవితం అందరికీ ఆదర్శమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం సాధించడం కోసం అనేకమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేశారని అన్నారు. మహనీయులలో వడ్డే ఓబన్న తొలితరం స్వాతంత్ర సమర యోధుడని 1857 లో జరిగి న సిపాయిల పోరాట కంటే ముందస్తుగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు.తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరించుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి విలువలు మనకు తెలుస్తాయని వివరించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీ వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని గుర్తు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ పన్నుల విధానానికి వ్యతిరేకంగా ఆయన వీరోచిత పోరాటం చేశారని అన్నారు. దేశానికి అన్ని వర్గాల వారు అన్ని ప్రాంతాల వారి పోరాట ఫలితంగానే స్వాతంత్రం లభించిందనారు. అనుభవిస్తున్న స్వాతంత్రం సాధించడం కోసం వారు చేసిన త్యాగాలను ఎప్పటికీ స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం వల్ల వారు అందించే విలువలు మనందరికీ మెరుగైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజ మనోహర్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డి.పి.ఆర్.ఓ.,వి.శ్రీధర్, వడ్డెర కుల సంఘం నాయకులు , ఇతర బి.సి. సంఘ నాయకులు, వడ్డెర కులస్తులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విశిష్ట సేవలకు గుర్తింపుగా నర్సా గౌడ్ కు నంది పురస్కారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



విశిష్ట సేవలకు గుర్తింపుగా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మండల మాజీ జడ్పిటిసి, మా అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సా గౌడు కు శనివారం నంది పురస్కారం అందజేశారు. తెలుగు వెలుగు సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పరిష్కరించుకొని విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు నంది జాతీయ అవార్డును అందించారు. హైదరాబాద్ త్యాగరాయగాన కళ నిలయము నందు నిర్వహించిన నంది అవార్డు పురస్కార కార్యక్రమంలో అవార్డును నర్సా గౌడ్ కు ప్రధానం చేశారు. గత 46 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించిన నర్సా గౌడ్ ను పలువురు ఈ సందర్భంగా ప్రశంసించారు. మునుముందు సేవా రంగంలో మరింత సేవలందించి స్ఫూర్తిదాయకంగా సమాజానికి సేవలు కొనసాగించాలని కోరారు. సేవలకు ప్రశంసగా ఈ బహుమతి పొందడం ఎంతో ఆనందంగా ఉందని నంది అవార్డు గ్రహీత నర్సా గౌడ్ అన్నారు. జాతీయస్థాయి నంది అవార్డు పొందడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల పవర్ లూమ్స్ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం నిర్వహించారు. పవర్ లూమ్ సంఘం అధ్యక్షులు దూస జనార్దన్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని చేనేత జౌళి కార్మికుల కోసం 168 కోట్లతో చేనేత అభయ హస్తం పథకం ప్రారంభించి పవర్ లూం కార్మికుల అభివృద్ధి కృషి చేయడం సంతోష కరమని తెలిపారు. చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాలతో చేనేత కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమా, ప్రతి చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు, సహాయకునికి 6 వేల రూపాయలు ఇంటెన్సివ్ కింద చెల్లించడం జరుగుతుంది. చేనేత సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు కూడా చెల్లించబడడం ద్వారా సంఘాలు మరింత బలోపేతం అవుతాయి. ఈ పథకాల ద్వారా నిరుపేద చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ బోయిని ఎల్లేశ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు సాంబ లచ్చయ్య, లక్ష్మా రెడ్డి, మహేష్, హుస్సేన్, సంఘం నాయకులు దూస జనార్దన్, ఉపాధ్యక్షులు శ్రీపతి దేవయ్య, కార్యదర్శి బిళ్ళ రమేష్, కోశాధికారి శ్రీపతి రవీందర్, డైరెక్టర్ లు మ్యాన రమేష్, శ్రీపతి జనార్దన్, భీమనతుని శ్రీనివాస్, దేవసని శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చొక్కాల రాము

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుని ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా చొక్కాల రాము ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఎన్నికలను నిర్వహించారు.203 మంది ఓటర్లు ఉండగా 195 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షత ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థుల పోటీ పడగా చొక్కాల రాముకు 91, కోల నరసయ్యకు 77, యామ తిరుపతికి 27 ఓట్లు రాగా 14 ఓట్ల ఆధిక్యంతో చొక్కాల రాము విజయం సాధించారు. కార్యవర్గంలోని మిగతా పదవులు ఏకగ్రీవం చేశారు

## వైభవోపేతంగా కూడారై ఉత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవం వైభవోపేతంగా జరిగింది. ధనుర్మాస పర్వదిన పురస్కరించుకొని 27వ రోజున ఆలయంలో 108 పాత్రలో పాయసం ఉంచి వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు కూడారై వ్రతం చేపట్టారు.

## ఆధునిక సంఘ సంస్కర్త మంకు రాజయ్య

టి పీ ఎల్ 4 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన పర్శ హన్మాండ్లు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ఆధునిక సంఘ సంస్కర్త ,విద్యావేత్త మంకు రాజయ్య అనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో టి పీ ఎల్4 క్రికెట్ టోర్నమెంట్ ను పర్శ హన్మాండ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ సిరిసిల్లా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి , రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన చరిత్ర మంకు రాజయ్య దన్నారు,స్వర్గీయ మంకు రాజయ్య, స్వర్గీయ చిన్నారీ మైదంశెట్టి నక్షత్ర హాసినీ ల జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ స్టాలిన్,శర్మన్ నాయక్ , భాస్కర్ నవీన్ , రవీందర్ , మల్లికార్జున్ , రవి , క్రిష్ణ,తిరుపతి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కొనరావుపేట మండల అధ్యక్షునిగా మిర్యాలకర్ బాలాజీ

కొనరావుపేట, ప్రభాతవార్త.

బిజెపి పార్టీ కొనరావుపేట మండల అధ్యక్షునిగా మిర్యాలకర్ బాలాజీ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ బిజెపి పార్టీ కొనరావుపేట మండల అధ్యక్షునిగా మిర్యాలకర్ బాలాజీ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మిర్యాలకర్ బాలాజీ బిజెపి పార్టీ కోసం చేస్తున్న కృషి చూసి గుర్తించి ఆయనకు ఈ పదవీ అప్పగించినట్లు పేర్కొన్నారు. తనను మండల అధ్యక్షునిగా నియమించినందుకు కేంద్ర హోం శాఖ సహాయం మంత్రి బండి సంజయ్‌కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకు ఈ సందర్భంగా మిర్యాలకర్ బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి బలోపేతం కోసం మండల స్థాయిలో తనవంతు బాధ్యత నిర్వర్తిస్తానని అన్నారు.

## నిరుపేద వివాహ కుటుంబానికి బియ్యం పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

సిరిసిల్ల పట్టణం సుందరయ్యనగర్ సిక్కువాడకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బల్వీర్ సింగ్ ఇంద్రా కౌర్ కూతురు అంజలి వివాహం సందర్భంగా శుక్రవారం స్థానిక 36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యం అందించి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్ , మల్లయ్య , కొక్కుల నర్సయ్య,ఆడెపు విఠల్, బొప్ప లింగం,కోడూరి మల్లేశం,నంగునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## మండల బిజెపి అధ్యక్షులుగా ఎడపల్లి పరశురాములు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ బోయిని పల్లి మండల బిజెపి నూతన అధ్యక్షులుగా బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎడపల్లి పరశురాములను ఎన్నుకున్నారు. పాత అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి పదవి కాలం ముగియడంతో పరశురాములును నూతన అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

తంగళ్ళపల్లి,జనవరి 11,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాజన్న సిరిసిల్ల జిల్లా యువత అధ్యక్షులు బల్లెపు ప్రశాంత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటుచేసి స్థానిక నాయకులతో కలిసి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంతంగా క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.స్నేహపూరిత వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని యువకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బల్లెపు సిద్ధన్న,నీరటి బాబు,కుక్కల బాలయ్య,ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, లచ్చయ్య,బాలయ్య,మోహన్, దేవరాజు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి మండల అధ్యక్షునిగా అనిల్ కుమార్

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట :

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా భూమల్ల అనిల్ కుమార్ శనివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు .పార్టీలో నమ్మకమైన కార్య కర్తగా పని చేసినందుకు గాను పదవిని కట్టబెట్టారని ,పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు . నాపై నమ్మకం ఉంచి నా నియామకానికి తోడ్పడిన కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమల అంజన్న , బాస సత్యనారాయణ ,జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , జిల్లా నాయకులు గుర్రాల వెంకటరెడ్డి , సాయిని మల్లేశం , గుజ్జ శ్రీనివాస్ , మాడ వెంకట్ రెడ్డి , కన్నవేణి ఓదేలు , మరియు మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు
.

# సైకాలజీస్టుల సేవలు వినియోగించుకోవాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: సైకాలజిస్టుల సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు.. శనివారం నగరంలోని ఆల్ఫోర్స్ టైనీ టాట్స్ లో టీపీఏ రాష్ట్ర శాఖఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యాసంస్థకు సైకాలజిస్టుల అవసరం ఉందన్నారు. సైకాలజిస్టుల అవసరం మేరకు కౌన్సిల్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. సైకాలజిస్ట్ సేవలు ఎంతో అమూల్యమైనవని వాటిని అవసరమైన వారు వినియోగించుకొని మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.. రాష్ట్ర అధ్యక్షుడు మోత్కూరి రామచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1400 మంది సైకాలజిస్ట్ లు ఉన్నారని వారి అవసరాలను గుర్తించి వెంటనే కౌన్సిల్ ఏర్పాటు చేయాలని కోరారు.. తమ సంస్థ ద్వారా వేలాదిమందికి ఉచిత కౌన్సిలింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు.. ప్రతి జిల్లాలో తమ కమిటీలు ఉన్నాయని వాటి ద్వారా ప్రజలకు అన్ని విధాలుగా మానసిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు.. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సైకాలజిస్ట్



అసోసియేషన్ అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం, సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాల అధ్యక్షుడు డాక్టర్ వై ఆంజనేయులు,మ్యాజిక్ రాజా, అలవాల ఈశ్వర్, సైకాలజిస్టు మెతుకు సత్యం, అనురాధ, ప్రణయ్ మీసాల లలిత, రాధిక శ్రీనివాస్, అనిత తదితరులు పాల్గొన్నారు

## కేంబ్రిడ్జ్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



మానకొండూర్, ప్రభాతవార్త: మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం ఘనం గా నిర్వహించారు. పాఠశాల కరస్పాం డెంట్ అంజలి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటిరోజు భోగి మంట లు, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడోవ రోజు పొంగలి, పిండి వంటలతో, పితృదేవతల, దేవుళ్ళ పూజలు, మూడవరోజు కను మ జరుపు కుంటారు. సంక్రాంతి పండుగ మూడు రోజులపాటు అత్యం త వైభవం గా జరుపుకోవడం జరుగుతుందని సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థు లకు తెలియజేశారు. పాఠశాలలో విద్యా ర్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆవరణ మం తా రంగులమయమైపోయింది. ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### రెండవ సారి బిజెపి మండల అధ్యక్షుడిగా ఏనుగుల అనిల్



శంకరపట్నం,ప్రభాతవార్త:మండలంలోని పాపయ్య పల్లె గ్రామానికి చెందిన ఏనుగుల అనిల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడుగా శనివారం రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా బిజెపి పార్టీ ఎన్నికల అధికారి సంకినేని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ మాట్లాడుతూ నాకు మరోసారి అవకాశం ఇచ్చిన జిల్లా పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్కు నా ఎన్నికకు సహకరించిన బిజెపి పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందరికీ నా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## కేజీబివిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



శంకరపట్నం, ప్రభాతవార్త :మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు వేసిన ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు మండల ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టరేట్ పొందిన పోలు సతీష్‌కు సన్మానం



చిగురుమామిడి, ప్రభాతవార్త : కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోలు సతీష్ కు పీహెచ్.డీ పట్టా లభించింది. డా: బీ బాపూజీ ఆధ్వర్యంలో డిటెక్షన్ ఆఫ్ డి డి ఓ ఎస్ అటాక్స్ ఇన్ క్లౌడ్ యూసింగ్ మెషిన్ లెర్నింగ్ అల్గారితం అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఆచార్య పోలు సతీష్ మణిపూర్ లోని బిర్ టకెందర్ జిత్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టా ప్రధానం చేసినట్లు ప్రభాత వార్తకు తెలిపారు. ఈ సందర్భంగా పోలు సతీష్ మాట్లాడుతూ పలు జాతీయ జర్నల్స్ లో పరిశోధన పత్రాలను సమర్పించానని చెప్పారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పట్టా సాధించేందుకు సహకరించిన కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ , ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, జేఏసీ సభ్యులు అనబోని రమేష్, కాశవేని రవి, జనవేణి శ్రీనివాస్, బత్తుల రవీందర్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పోలుస్వప్న శ్రీనివాస్, బోనవేరి జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, వంగర మల్లేశం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ షాబుద్దీన్, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవిందర్ రెడ్డి, దిలీప్ పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై బండి సంజయ్ కక్ష సాధింపు రాజకీయం

**రేవంత్ రెడ్డిని విమర్శిస్తే బండి సంజయ్‌కి కడుపు మంట ఏమిటో..?**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు..**



మానకొండూర్, ప్రభాత వార్త: రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కక్షసా ధింపు చర్యలకు పాల్పడు తున్నారని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారా వు ఆరోపించారు. శనివారం మానకొం డూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నేత కేటీఆర్ రేవంత్ రెడ్డిని విమర్శిస్తే కాంగ్రెస్ నేతలకు లేని కడుపు మంట బండి సంజయ్‌కి ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. కేటీఆర్,కేసీఆర్ పై బండి సంజయ్ చేసిన వాక్యలను తీవ్రంగా జివిఆర్ ఖండించారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కేటీఆర్ హైదరాబాద్ కు అనేక సంస్థలను తీసుకువచ్చి 2.60 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించిన ఘనత కేటీఆర్ కు దక్కుతుందన్నారు.ఏసీబీ దర్యాప్తు సంస్థ కాదని అది ఆల్ ఇండియా కాంగ్రెస్ బ్యూరో సంస్థ అని, దానికి సీఈవో సీఎం రేవంత్ రెడ్డి అని, తను చెప్పినట్టు ఆ సంస్థ వింటుందన్నారు, సీఎం రేవంత్ రెడ్డి బండి సంజయ్ ఇద్దరు ఒకటేనని, కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలో భాగంగానే కేంద్రమంత్రి రెచ్చగొట్టే రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం మీద పోరాటం చేయడం కాదని, దేశ సరిహద్దు విపత్తు, డ్రగ్స్ పై పోరాటం చేయాలని సూచించారు,సరిహద్దు వెంబడి విధులు నిర్వహిస్తున్న సైనికుల పనితీరును సందర్శించిన దాఖలు లేవన్నారు. 1057 మంది ఆర్మీ ఫోర్స్ చనిపోతే ఒక్క కుటుంబాన్ని కూడా బండి సంజయ్ పరామ ర్శించలేదని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఒక్క రివ్యూ మీటింగ్ కూడా నిర్వహించలేదని ఎద్దేవ చేశారు. మరోసారి కేటీఆర్ కెసిఆర్ జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని బండి సంజయ్ ఖబర్దార్ అని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి,మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్,నాయకులు శాతరాజు యాదగిరి, పిట్టల మధు,గుర్రం కిరణ్ గౌడ్, దండ బోయిన శేఖర్, నెల్లి శంకర్, రఘు,తదితరులు, పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ముఖేష్‌కు ఘన నివాళి

శంకరపట్నం, ప్రభాత వార్త:శంకరపట్నం మండల కేంద్రంలో శనివా రం సీనియర్ జర్నలిస్ట్ కొరిమి వెంకటస్వా మి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడు తూ చట్టసభల్లో జర్నలిస్టుల దాడులపై ప్రత్యేక చట్టం తీసుకురావాల న్నారు. బస్తర్ చెందిన ముఖేష్ అదే ప్రాంతంలో గంగలూరు నుండి హీరోలీ వరకు రూ. 120 కోట్లతో చేపట్టిన రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగిందం టూ రాసిన కథనానికి. మొదటగా రూపాయలు 50 కోట్ల టెండర్ తో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి అభివృద్ధి జరగకపోయినప్పటికీ రూ.120 కోట్లకు చేరుకుందని వెల్లడించారు. ప్రాజెక్టు కాంట్రాక్టర్ సురేష్ చంద్రకర్ ఇంటి ఆవరణలో శవమై కనిపించాడన్నారు. హంతకులు అతడిని దారుణంగా కొట్టి గుండెను చీల్చి బయటకు తీసినట్లు వైద్యులు తెలిపినట్లు గుర్తు చేశారు. నిక్కర్సైన జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు అండగా ఉండాలని పలుమార్లు తెలిపిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఇంత క్రూరంగా హింసించి చంపిన హంతకులకు కఠినంగా శిక్షించి పత్రికల స్వేచ్ఛను కాపాడాలని ప్రభుత్వాలని డిమాండ్ చేశారు.లేనియెడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై జర్నలిస్టులతో కలిసి పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బూర్ల వెంకటేష్,చింతం వెంకటేష్,బుర్ర సత్యనారాయణ,కత్తెరమళ్ళ కిరణ్,దామెర సతీష్,ఎలుకపల్లి సుధీర్,దేవునూరి రాకేష్, గొర్ల అనిల్, వడ్ల రాజు,తాళ్ల సురేష్,పెద్ది గట్టయ్య,బొంగోని అభిలాష్ లు పాల్గొన్నారు.

## అచీవర్స్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లో విద్యార్థులు సంక్రాంతి పాటలతో నృత్యం చేసి,గాలి పటాలు ఎగరవేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేసారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన పారమిత విద్యార్థి



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: కొత్తపల్లి మండలం, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.చెగువీర ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ ఇన్స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. చేగువీర తన గైడ్ లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో *2024* జనవరి *7* నుండి *9* వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని పోలేపల్లిలోని యస్.వి.కె. యం. ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో "సోలార్ పవర్ మల్టీ గ్రెయిన్ సెపరేటర్" అనే తన ఆవిష్కరణను ప్రదర్శిం చాడు. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం *300* మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొనగా జాతీయ ప్రదర్శనలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికవగా వారిలో చేగువీర ఒక్కరన్నా రు.రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ , యన్.సి.ఇ.ఆర్.టి, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ, యస్ .సి.ఇ.ఆర్. టి, తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ సహకారంతో నిర్వహించా యి. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని చేగువీర, అతని గైడ్ లలిత్ మోహన్ సాహుని పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, కోఆర్డినేటర్లు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## సెయింట్ జార్జ్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:కరీంనగర్ సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల, రేకుర్తి, విద్యానగర్, తీగలగుట్టపల్లి లో గల సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ ల(సిబియస్ఈ)లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా శనివారం నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు. విద్యార్థుల హరిదాసు వేషధారణ, కీర్తనలు, భోగి పండ్లు, భోగిమంటలు తదితర కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణం పల్లెటూరి వాతావరణంతో కల కలలాడింది. విద్యార్థినులకు రంగోలీ పోటీలు, విద్యార్థులకు పతంగి (ప్లాస్టిక్ ఫ్రీ) తయారీ పోటీలు నిర్వహించి గెలిచిన వారికి చైర్మన్ బహుమతులు ప్రధానం చేశారు.

## కోడిపందాలు నిర్వహిస్తున్న చోటుపై టాస్క్ ఫోర్స్ దాడి

**టాస్క్ ఫోర్స్ ఏసీపీ నరేందర్**

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్ రేకుర్తి లో శనివారం కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసారు. ఈ ఘటనలో కొత్తపల్లి రేకుర్తి ఇందిరమ్మ కాలనీకి చెందిన సయ్యద్ బురాన్ (54), ఒక మైనర్ బాలుడు పట్టుబడగా, వారితో పాటు పందెం పాల్గొన్న కోడి పుంజును, ఐదు వందల రూపాయలను స్వాధీనం చేసుకుని కొత్తపల్లి పోలీసులకు అప్పగించామని కరీంనగర్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ గోపతి నరేందర్ తెలిపారు. నిందితులపై కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశామని కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో బిజెపి వాటా ఎంత..?

### ఫార్ములా వన్ అవినీతిలో కేటీఆర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కూట్లో రాయితీయనోడు, ఏట్లో రాయి తీస్తా అన్నట్టు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీరు ఉందని, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసమే ఆయన నిత్యం ఊబలాట పడుతూ, సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విచక్షణ కోల్పోయి చౌకబారు విమర్శలు చేస్తున్నారని, బండి సంజయ్ మాటలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం నగరంలోని సుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్రంలో ఇప్పటితో మూడుసార్లు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిపై చిత్తశుద్ధితో విచారణ జరిపి ఉంటే నేడు రాష్ట్రం లక్షల కోట్ల అప్పులతో దివాలా తీసి ఉండేది కాదని దుయ్యబట్టారు. నాడు పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలా మారిందని, కేంద్రం పరిధిలోని అనుమతులు ప్రాజెక్టులకు ఏవిధంగా వస్తున్నాయని ప్రశ్నిస్తే, కనీసం చీమ కుట్టినట్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి స్పందించలేదన్నారు. చిన్న కేసును కూడా కేసీఆర్ పై పెట్టలేదని ఆరోపించారు. ఇటువంటి చరిత్ర గల బిజెపి నేతలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా, ప్రజా పాలనతో ముందుకెళ్తుంటే, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిని బయటికి తీసి, చిత్తశుద్ధితో ఫార్ములా వన్ ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ పై చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలను, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ బాధ్యతగా అడ్డుకొని ఉంటే, నేడు తెలంగాణ లక్ష కోట్ల సంపాదన దుర్వినియోగం కాకుండా ఉండేదన్నారు. నాడు బిజెపి తీసుకొచ్చిన ఎన్నో ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్లో మద్దతు పలికారు కాబట్టే, బీఆర్ఎస్, బిజెపి చీకటి బంధం బయట పడిందన్నారు. అందుకే బీఆర్ఎస్ ను, బిజెపి నేటికి ముట్టుకోలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉండి ఏం ఉద్ధరించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం ఒక్క రూపాయి నిదులైనా, కేంద్రం నుండి తెచ్చి కరీంనగర్ అభివృద్ధిలో భాగస్వామి అయ్యారా అని ప్రశ్నించారు. ఇకనైనా తమ పార్టీ అగ్ర నేతలైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ పార్టీపై అర్థరహిత విమర్శలు చేస్తే సహించేది లేదని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, ఆర్ష మల్లేశం, ఆకుల నర్సయ్య, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, జీడి రమేష్, దన్న సింగ్, మాసుం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త



## ముందస్తు సంక్రాంతి సంబరాలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో శనివారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా బంతిపూలు, మామిడి తోరణాలు, అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలు, పతంగులు, చెరుకుగడలతో అందంగా అలంకరించారు. రకరకాల బొమ్మలతో బొమ్మల కొలువును అందంగా ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పొంగలి ప్రసాదం వండి అందరికీ పంచిపెట్టారు. భోగి పండుగతో సంక్రాంతి సంబరాలు మొదలవుతాయి, భోగి అంటే భోగభాగ్యాలను ప్రసాదించే రోజు అని అర్థం అని తెలిపారు. సూర్యోదయానికి ముందు నిద్ర లేచి స్నానం చేసి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారన్నారు. అందమైన రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు పెడతారని, భోగి రోజున రైతులందరూ తమ ఇంటికి వచ్చిన కొత్త ధాన్యంతో ప్రసాదం వండి దేవుడికి నైవేద్యంగా పెడతారన్నారు. తర్వాత రోజు మకర సంక్రాంతి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజు అందు వలన మకర సంక్రాంతి అని పేరు వచ్చిందన్నారు. సంక్రాంతి రోజున పిండి వంటలు చేసుకుని కొత్త బట్టలు ధరించి ఇంటిల్లిపాది ఆనందంగా గడుపుతారన్నారు. సంక్రాంతి ప్రత్యేకతను అందరికీ వివరించారు. అనంతరం చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. చివరగా భోగి మంటలు వెలిగించి సంక్రాంతి పాటలకు నృత్యాలు వేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



**కరీంనగర్, ప్రభాతవార్త:** రేనాటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా జరిగాయి. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటం చేశారన్నారు. ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచిన యోధుల్లో ప్రముఖ వ్యక్తి అని తెలిపారు. వడ్డే ఓబన్న కేవలం వడ్డెర కులానికి కాకుండా భారతదేశ ప్రజలందరి బానిస సంకెళ్ళ నుండి విముక్తి కోసం తెగించి పోరాడిన యోధుడు అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ జయంతిని అధికారికంగా నిర్వహించడం మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఎం. అనిల్, డిఆర్ఓ పవన్ కుమార్, జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతి, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు పాలకుంట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సూర ఉప్పలయ్య, బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపల్లి కొత్త గ్రామ పంచాయతీ కార్యాలయంకు భూమి పూజ



**శంకరపట్నం, ప్రభాతవార్తా:** ప్రభుత్వం కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మిస్తుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం శంకరపట్నం మండలం గొల్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల రూపాయలతో నిర్మించతల పెట్టిన కొత్త పంచాయతీ భవనం కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి కొత్త గ్రామ పంచాయతీ కార్యాలయంకు నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో జి. కృష్ణప్రసాద్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగాని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, గొల్లపల్లి మాజీ సర్పంచ్ రజితతిరుపతి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చయ్య, కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ కేజీబీవిలో సంక్రాంతి వేడుకలు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** రంగవల్లులు సాంస్కృతిక చిహ్నాలు అని తిమ్మాపూర్ కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ కిరణ్ జ్యోతి అన్నారు. కేజీవివి లో ముందుస్తూ సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాల ఆవరణలో రంగవల్లుల పోటీలు నిర్వహించడంతో ఆవరణ మొత్తం రంగుల మాయమైంది. ప్రత్యేక అధికారి కిరణ్ జ్యోతి సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు పోటిల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో ఎస్ ఓ మధులత, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

### కరీంనగర్ మార్కెఫెడ్ లో మార్నింగ్ వాకర్స్‌తో ముఖాముఖీ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ ఆదిలాబాద్‌నిజమాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నాడు. ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై అవగాహన ఉన్న తాను ఒక వైపు పట్టబదులను కలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రచారంలో నరేందర్ రెడ్డి అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు.. శనివారం కరీంనగర్ మార్క్ ఫెడ్ మైదానంలో వాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ను ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.. పల్లెలన్నీ కనుమరుగు అయిపోయే ప్రమాదం ఉందని యువత బయట దేశాలకు వలస వెళ్తున్నారన్నారు. నిరుద్యోగ యువతను రూపుమాపేందుకు తన వద్ద ప్రత్యేక కార్యాచరణ ఉందని తను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని వెల్లడించారు. గత 30 యేండ్లలో చాలా మందికి విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందజేయడం జరిగిందన్నారు.. తన విద్య సంస్థలలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు మంచి మంచి హోదాలో స్థిరపడి ఉన్నారని ఉమ్మడినాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడికెళ్లిన చాలామంది విద్యార్థులు మేము మీ విద్య సంస్థలలో చదువుకున్నామని చెప్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని తెలిసింది, మీకు సేవ చేసుకునే అవకాశం మాకు వచ్చిందని గర్వంగా తెలియజేస్తున్నారని వాళ్ళు తెలిపినట్లు ఆయన వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు తెలిపారు. బీఈడీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 450 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తనని వెల్లడించారు. ప్రెసిడెంట్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, సెక్రటరీ గిరిధర్, శ్రీధర్ చారీ, మహేష్, అవుదరి శ్రీనివాస్, బీర్ల రాజు, వంగ హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## నేడు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు మకర సంక్రాంతి ఉత్సవ కార్యక్రమంను కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలాక్ హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ గురుద్వార గ్రంధి సర్దార్ జస్బీర్ సింగ్, వక్తగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి హాజరవుతారని తెలిపారు. హిందూ బంధువులు, స్వయం సేవకులు మకర సంక్రాంతి ఉత్సవంలో కుటుంబాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో 169 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత హామీలపై ఆయన ప్రశ్నించారు. మహిళలకు మహా లక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఎప్పుడు ఇస్తారని అన్నారు. ఎకరానికి రూ. 15000 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు రూ. 12000 ఇస్తుందని అన్నారు. తులం బంగారం గాని భరోసా, వికలాంగుల పెన్షన్లు పెంపుగాని ప్రభుత్వం చేయకపోవడంతో ప్రజలు ఆసంతృప్తితో ఉన్నారని అన్నారు. హాస్టల్ విద్యార్థుల మరణాలు, ప్రజల ఇబ్బందులు ప్రభుత్వానికి కనబడటం లేదని, వారికోసం నేను గళం విప్పుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, సింగిల్ విండో చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, మారేపల్లి సుశీల, కుమారస్వామి, ముత్యం రాజు, తహశీల్దార్ కే. కనకయ్య, ఎంపీడీవో సునీత, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి బక్కారెడ్డి పాల్గొన్నారు.



## రజకుల మనోభావాలు దెబ్బతీసిన సినీ రచయితపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

ఇటీవల ప్రసారమైన ఓ న్యూస్ ఛానెల్ డిబేట్ లో సినీ రచయిత త్రిపురనేని చిట్టిబాబు రజక కులస్తులను కించపరిచే విధంగా మాట్లాడాడని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ సూచన మేరకు ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య మడేల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి సతీష్ లతో పాటు ఆయా మండలాలకు చెందిన నాయకులు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సగర్వంగా జీవిస్తున్న రజకులను కించపరిచేలా డిబేట్ లో మాట్లాడిన చిట్టిబాబును వెంటనే అరెస్టు చేసి, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రజక జాతికి చిట్టిబాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన రజక సంఘం నాయకులు మొగిలి అంజయ్య, సుద్దాల నర్సయ్య, నేరెళ్ళ నర్సయ్య, నరేష్, నేరెళ్ళ శ్రీనివాస్, మొగిలి చంద్రశేఖర్, కాసర్ల శ్రీనివాస్, మొగిలి రమేష్, రేవంత్, కుంటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి యూత్, ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు మెగా రక్తదాన శిబిరం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఆదివారం జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ప్రగతి యువజన సంక్షేమ సంఘం, ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రగతి యువజన సంఘం, ప్రగతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బాలసాని కుమారస్వామి, పబ్బు అశోక్ తెలిపారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12వ తేదీన జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని, దానిలో భాగంగా నేడు కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంజీఎం వరంగల్ వారి సహకారంతో ఉదయం 9 గంటలకు మెగా రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని వారు తెలిపారు. తలేసేమియా, రక్తం అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరుకుంటూ, నేడు జరగబోయే మెగా రక్తదాన శిబిరంను విజయవంతం చేయాల్సిందిగా మనవి చేశారు.

## జమ్మికుంట పిఏసిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పిఏసిఎస్ అధ్యక్షుడు పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు, సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నేత కార్మికుల స్థితిగతులను అర్థం చేసుకొని, నేతన్న భీమా (నేత కార్మికుల భీమా), నేతన్న భరోసా(వీవర్స్ ట్రస్ట్), నేతన్న పొదుపు(నేత కార్మికుల పొదుపు) అనే మూడు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటి అమలుకు 168 కోట్ల నిధులు కేటాయించింది. ఇందుకు చేనేత కార్మికులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చేనేత జౌళి శాఖ డైరెక్టర్ శైలజ రామయ్య, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి, రాష్ట్ర కాంగ్రెస్ కో ఆర్డినేటర్ తవుటం రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత పారిశ్రామికులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి చిత్రపటంతో చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాలతో చేనేత కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమా, ప్రతి చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు, సహాయకునికి 6 వేల రూపాయలు ఇంటెన్సివ్ కింద చెల్లించడం జరుగుతుంది. చేనేత సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు కూడా చెల్లించబడడం ద్వారా సంఘాలు మరింత బలోపేతం అవుతాయి. ఈ పథకాల ద్వారా నిరుపేద చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం మేనేజర్ సామల దామోదర్, నామని రమేష్, చేరాల కిషన్, మహేశ్వరపు రాజమోళి, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## బిసి మహిళ సమైక్య మండల అధ్యక్షురాలుగా సరిత

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన మండల సరితను బిసి ఆజాది మహిళ సమైక్య మండల అధ్యక్షురాలుగా నియమించినట్లు బిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి మహిళల ఐక్యతతో రాజ్యాధికార సాధన కోసం కృషి చేయాలని అన్నారు. సావిత్రిబాయి పూలే, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్కల స్ఫూర్తితో జాతీయ మహిళా బిల్లులో బిసిల వాటా కోసం పోరాటాన్ని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలకమారి శ్రీనివాస్, నాయకురాలు బింగి రాణి, తేజ శ్రీ పాల్గొన్నారు.

## పట్టణ బిజెపి అధ్యక్షులుగా రాజు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షుడిగా హుజురాబాద్ పట్టణంలో గాంధీ నగర్ కు చెందిన తూర్పాటి రాజు నియమితులు అయ్యారు. ఆయన ఆర్ఎస్ఎస్, విహెచ్పి, ఏబివిపి లలో వివిధ హోదాల్లో పని చేశారు. తనకు సహకరించిన ఎంపి బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు జి. కృష్ణారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాజు అన్నారు.

## కమలాపూర్ బిజెపి మండల అధ్యక్షునిగా ర్యాకం శ్రీనివాస్ ఎన్నిక

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ బిజెపి మండల అధ్యక్షునిగా ర్యాకం శ్రీనివాస్ నియామకమయ్యాడు. 24 ఏళ్లుగా పార్టీకి చేసిన సేవను గుర్తించి మండల అధ్యక్షునిగా నియమించిన నాయకత్వానికి కృతజ్ఞతలు అని, సహకరించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రావు పద్మలకు, శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపాడు. మండలంలో భారతీయ జనతా పార్టీకి సేవ చేస్తున్న కార్యకర్తలందరికీ, నా యాత్రకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



# రామగుండంలో అభివృద్ధి జపంతో కూల్చివేతల పర్వం

**రామగుండంలో డెవర్షన్ పాలన సాగుతోంది ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి**

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండంలో అభివృద్ధి జపంతో... కూల్చివేతల పర్వం కొనసాగుతుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంలో ౨డెవర్షన్ పాలన నడుస్తుందని విమర్శించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి సుందరీకరణ పేరుతో ఎన్టీపీసీ గోదావరిఖనిలో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చి వేస్తూ వారి జీవితాలను రోడ్డుమీద తీసుకువచ్చారని, వారు దినదిన గండంగా బతికే పరిస్థితి నేడు నెలకొందన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ ప్రభుత్వం, ఈ ఎమ్మెల్యే దాట వేస్తున్నారని, ప్రజల గొంతుకగా, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన మహాలక్ష్మి పథకం కింద మహిళలు నెలకు 2500 రూపాయలు, వృద్ధులకు 4 వేల రూపాయల పెన్షన్, రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయల పెట్టుబడి సహాయం ఇప్పటి వరకు అమలు కాలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ఏడుపులు పెడబొబ్బలు పెడుతూ మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులకు 4 వేలు, రైతులకు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల్లో గెలిచి ఇప్పుడు సంవత్సర కాలం గడుస్తున్న ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. గత వైభవాన్ని, పూర్వ వైభవాన్ని తెస్తా అని స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని, గత వైభవం అంటే ఈ ప్రాంతం గతంలో ఒక గ్రామపంచాయతీ, ఒక నోట్ ఫైడ్ ఏరియా, ఒక మున్సిపల్ ప్రాంతంగా మార్పు చెందుతూ వచ్చిందని అన్నారు. ఓసిపి 5 బాస్టింగ్‌లతో పరిసర ప్రాంతాల నివాసాలు పూర్తిగా దెబ్బ తింటున్నాయన్నాయని, వాటిపై సింగరేణి యాజమాన్యంతో మాట్లాడాలని డిమాండ్ చేశారు. సింగరేణి క్వాటర్స్‌కు మౌలిక వసతుల కల్పించడం కోసం మాట్లాడాలన్నారు. దుకాణాలను కూల్చడం కాదని, ఉన్న ఇళ్లను, క్వాటర్లను కాపాడాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణి, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, నారాయణదాసు మారుతి, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, జక్కుల తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, శేషగిరి వెంకన్న, ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి, రాజేష్, అతహారోద్దిన్ తదితరులున్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రామగుండంలో పాలన

**ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రామగుండంలో పాలన కొనసాగిస్తున్నానని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి సహకారంతో 24కోట్ల రూపాయల వ్యయంతో గోదావరిఖని పట్టణ చౌరస్తా సమీపంలో గాంధీ మార్కెట్ స్థలంలో నూతన కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజర య్యారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆయన మనాలీ ఠాకూర్, సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 24 కోట్ల వ్యయంతో ఈ ప్రాంతంలో సింగరేణి సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఏడాది లోపు కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి విషయంలో సింగరేణి సంస్థను అడిగిన వెంటనే సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ కొలిపాక సుజాత,



గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దెల్లి తేజశ్వి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, నాయకులు దాసరి ఉమాదేవి సాంబమూర్తి, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## యువ ఉద్యోగుల చేతుల్లోనే సింగరేణి భవిష్యత్

**– సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యువ ఉద్యోగుల చేతుల్లోనే సింగరేణి భవిష్యత్ ఉందని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి సంస్థలో నూతనంగా నియమించబడిన ఎక్స్టర్నల్ మెనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్, హైడ్రో జియాలజీ విభాగాలకు చెందిన అభ్యర్థులకు ఎన్ఐఎంలో నిర్వహించిన ఇండక్షన్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి జిఎం బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ శిక్షణ ద్వారా సంస్థ స్థితిగతులు, మన ద్వారా సంస్థను ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్లాలనే విషయాలను అవగాహన చేసుకొని, అందరూ పని చేసినట్లుగా మూసా ధోరణిలో కాకుండా మన వల్ల సంస్థకు కానీ ఉద్యోగికి కానీ ఉపయోగపడే విధంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ సంస్థల్లో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ శిక్షణలో ఉన్న 29 మంది ట్రైనీ మైనింగ్, ఇద్దర హైడ్రో జియాలజీ ట్రైనీలకు రెండు వారాల పాటు సింరగేణి సంస్థలో వినియోగిస్తున్న అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం నిమ్ ఎస్‌డిఎ హుస్సైనీ, డిజిఎం సిమ్టార్స్ జివిఎన్ విజయ్ కుమార్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఎంవిటిసి మెనేజర్ మురళీకృష్ణ, మెనేజ్మెంట్ ట్రైనీ శిక్ష తరగతులకు వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## *సన్ షైన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు*

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



క్వాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఉన్న సన్ షైన్ స్కూల్ లో శనివారం సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కరెస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయానికి రైతులు రైతులు పండించిన పంట చేతికి వచ్చే సమయంలో వచ్చే సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకుంటారు. రైతులు ప్రకృతిని పూజించడంతో పాటు పశువులను కూడా పూజిస్తుంటారు.నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మన తెలుగు పండగలు, వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. అందుకనే ఇంత గొప్ప విశిష్టత గల ఈ సంక్రాంతి పండగ గురించి పిల్లలకు తెలియపరచాలనే ఉద్దేశ్యంతో మా పాఠశాలలో సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను, దానిని నిర్వహించుకునే సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించినట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## క్రీసెంట్ ఉన్నత పాఠశాల సంక్రాంతి సంబరాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



క్రిసెంట్ పాఠశాలలో శనివారం మకర సంక్రాంతి సందర్భంగా సంబరాలు నిర్వహించారు పాఠశాల అధినేత సయ్యద్ వజహతుల ఆయాజ్ సీఈవో తహబిలాల్ శ్రీరాంపూర్ మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష ఎండి జబీర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కొత్తకు నిదర్శ నంగా రైతులు కష్టపడి పండించిన పంట ఇంటికి రావడం వల్ల సంతోషంతో ఈ పండుగను జరుపుకుంటారని వారన్నారు. పిల్లలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా వేషధారణ లో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. సంస్కృతులకు అనుగుణంగా నైతిక విలువలతో జీవించాలని పిల్లలకు మార్గదర్శకాన్ని చేశారు. తదనంతరం ముగ్గుల పోటీ లలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నసీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్, ఫర్జానా, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహానీయుల జీవితాలు వ్యక్తిత్వ వికాస పాఠాలు

**– జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



మహానీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి అన్నారు. శనివారం జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వర్గీయ వడ్డె ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా జ్యోతి ప్రజల్వన చేసి వడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వడ్డె ఓబన్న జీవిత ప్రస్థానాన్ని సిబ్బంది చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తొలిసారి సవాల్ చేసిన ఉయ్యాల వాడ నర్సింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోనూ, పోరాటంలోనూ, మరణంలోనూ స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, వడ్డెర సంఘం ప్రతినిధులు తదితరులున్నారు.

## తెలంగాణ చేనేతకు ప్రభుత్వం పెద్దపీట

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

తెలంగాణ చేనేత కార్మికులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని కనుకుల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భోగ రమేష్ అన్నారు. శనివారం చేనేత సంఘం లో కార్మికులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. మరో మగ్గాల పొదుపును ప్రోత్సహించడం, కార్మికులకు జీవిత భీమాను అమలు చేయడం, 59 ఏళ్ళు దాటినా కార్మికులకు టిజిఎస్ సిఓ ద్వారా భీమాను అందించటం, మృతి చెందిన నేత కార్మికుని కుటుంబ నామినికి 5 లక్షలు అందిచటం తదితర వాటిని అమలు చేయడం నేత కార్మికుల అభివృద్ధికి పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెసరి శ్రీపురం అంజయ్య, కార్మికులు గుండ రాజేశం, గుండ లక్ష్మీ, ఆడేపు వెంకటయ్య, భోగ యాదగిరి, ఘౌటు లక్ష్మి,దాసరి రాములు, గుండ వెంకటేశం, ఆడేపు రాజేశం, బక్కయ్య, లక్షయ్య , శ్రీహరి, మహేందర్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## శతావధానాలలో అద్వితీయ చరిత్ర వద్దిపర్తి ఏక దివస శతవధానం..

విశ్రాంత పీజీప్రిన్సిపల్ సదాశివశర్మ



**చొప్పదండి ప్రభాతవార్త** ప్రణవ పీఠం అమెరికా ఆధ్వర్యంలో హైదరాబాదు లో త్రిభాషా మహాసహస్రావధాని, సప్త ఖండ అవధాన సార్వభౌమ బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ చే నిర్వహించిన"ఏక దివస శతవ ధానం"అద్వితీయంగా జరిగిందని విశ్రాంత ప్రిన్సిపల్ ఎన్.సదాశివ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.తొలిసారిగా ఒకే రోజులో శతవధానం అద్వితీయంగా పూర్తి చేసి శతావధానాలలో చరిత్ర సృష్టించారని అన్నారు. అనంతరం త్రిభాషా మహాసహస్రావధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ ను ఘనంగా సత్కరించారు.పృచ్ఛకులను,సంచాలకులను అవధానిగారు స్వయంగా శాలువా కప్పి ప్రశంసాపత్రాలను అందజేశారు.


## బిజెపి మండల శాఖ అధ్యక్షునిగా మొగిలి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి రూరల్ మండల శాఖ అధ్యక్షునిగా ఆర్నకొండ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మొగిలి మహేష్ నియామకమయ్యారు ఈ మేరకు బిజెపి అధిష్టానంఅధికారికంగా ఆయన ఎన్నికను ప్రకటించారు మొగిలి మహేష్ విద్యార్థి దశ నుండి బిజెపి అనుబంధ సంఘాలలో క్రియాశీలకంగా పలు బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి పేరుపొందారు బిజెపి యువత అధ్యక్షునిగా కూడా పనిచేసి పార్టీ బలోపేతానికి విశిష్ట కృషి చేశారు ఆయన పార్టీకి అందించిన సేవలను అధిష్టానం గుర్తించి ఆయనను మండల శాఖ అధ్యక్షునిగా నియామకం చేశారు ఈ సందర్భంగా మొగిలి మహేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీని క్షేత్రస్థాయి నుండి మరింత బలోపేతం చేస్తానని అన్నారు పార్టీలలో విభేదాలు లేకుండా పార్టీని ఏకతాటిపై నడిపించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

చొప్పదండి ప్రభాతవార్త



చేనేతకు చేయూత, నేతన్న కు భద్రత, చేనేత భరోసా పథకాలు మంజూరు చేయడం తో స్థానిక చేనేత సహకార సంఘం లో చేనేత అనుబంధ రంగాల ఆధ్వర్యం లో సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ నిర్ణయం తో చేనేత రంగానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్య క్రమంలో అనుమల్ల నర్సయ్య, సిరిపురం జనార్దన్, కొక్కుల చేవయ్య, యెన్నం మునిందర్, ఇప్పనపెల్లి రాజేశం, అనుమాండ్ల లక్ష్మిరాజం, ఎలిగేటి శ్రీనివాస్, ఎలిగేటి కృష్ణహరి, మరంపల్లి నాగభూషణం, దుస నర్సింగ్గ , కార్మికులు పాల్గొన్నారు.

## మల్యాల లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సీఐ

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండల కేంద్రంకు చెందిన వడ్డేపల్లి అనురాధ స్మార క్రికెట్ నిర్వహించే ఎంఎపిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ను మల్యాల అడ్డ రోడ్డు వద్ద గల మైదానం లో శనివారం మల్యాల సిఐ నీలం రవి, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ లు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు వడ్డేపల్లి శశాంక్ శ్రీనివాస్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు,



## కొండగట్టు అంజన్నను దర్శించిన ప్రముఖులు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని శనివారం పలువురు ప్రముఖులు సందర్శించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా తెలంగాణ లోకాయుక్త జస్టిస్ చింతపల్లి వెంకట రాములు, కరీంనగర్ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ప్రతిమ,రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ నాయక్ లు వేర్వేరుగా వచ్చి అంజన్న ఆలయంలో శ్రీ స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో వారికి స్వామివారి పూజల అనంతరం తీర్థ ప్రసాదలను అందించి, ఆశీర్వాద మండపంలో శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదలను అందించి సత్కరించారు,

## సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తుకు అందించాలి

..కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు



**చొప్పదండి ప్రభాతవార్త** అనాదిగా వస్తున్న మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని అక్షయ పాఠశాల కరెస్పాండెంట్ తమ్మడి కనకరాజు అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థి దశ నుండి సంస్కృతుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు అవగాహన ఉంటేనే ఈ సంస్కృతి భవిష్యత్తుకు చేరుతుందని అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో రంగవల్లుల పోటీలు పతంగుల పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

..ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్



**చొప్పదండి ప్రభాతవార్త** మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ తెలిపారు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు దరఖాస్తులను ఆన్లైన్ పద్ధతిలో స్వీకరిస్తున్నట్లు తెలిపారు ఆరవ తరగతిలో 100 సీట్లు ఉంటాయని ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీ లను భర్తీ చేస్తామని తెలిపారు ఫిబ్రవరి 28 లోగా అర్హత కలిగిన విద్యార్థులు మీసేవ కేంద్రంలో దరఖాస్తులు ఆన్లైన్ పద్ధతిలో సమర్పించాలని తెలిపారు దరఖాస్తు చేసుకున్నవిద్యార్థులకు ఏప్రిల్ 14న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు ఓసి విద్యార్థులకు ప్రవేశ రుసుము 200 ఉంటుందని బిసి ఎస్సి ఎస్టి పిహెచ్చి ఇడబ్ల్యూఎస్ వారికి 125 రూపాయలు ప్రవేశ రుసుము ఉంటుందని తెలిపారు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు చెప్పండి మండలంలోని పాఠశాలల్లో చదివి ఉండాలని అన్నారు అర్హత కలిగిన విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు

## ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 10న ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా ట్రాక్టర్ నడిపి ఒక ఇంటిని ఢీ కొట్టిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. భూపాలపట్నం నుండి చొప్పదండి కి ఇసుక లోడ్తో వస్తున్నా ట్రాక్టర్ నం: టీఎస్22 టి ఏ0907 డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి చొప్పదండి పట్టణానికిచెందిన చిలుకునూరి లక్ష్మీరాజం ఇంటి ప్రహరీ గోడను ఇంటి గోడను గుద్ది సుమారు 1,50,000వరకు నష్టం కలిగించిన ట్రాక్టర్ డ్రైవర్ ఆవుల రమేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గొల్ల పల్లిఅనూష తెలిపారు

## కరెంటు మోటార్లు చోరీ చొప్పదండి

ప్రభాతవార్త చొప్పదండి

పట్టణశివారులో చొప్పదండి నుండి ఆర్నకొండ వరకు ఎస్ ఆర్ ఎస్ పి మెయిన్ కెనాల్ వెంట కరెంట్ మోటార్లు పెట్టుకొని వ్యవసాయం చేసుకుంటున్న అయిదుగురు రైతుల కరెంట్ మోటర్లను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు 65,000రూపాయల విలువ గల కరెంట్ మోటర్లను దొంగలించుకు పోయారని రైతు బండారి శ్రీనివాస్ పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.

## విద్యాధరి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త



నగరంలోని వావిలాలపల్లిలో నీ విద్యాధరి ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. తెలుగుదనం, తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలుఉట్టిపడేవిధంగా విద్యార్థుల పలు కార్యక్రమాలు నిర్వహించారు.పల్లెటూరి వాతావరణాన్ని తలపించే విధంగా ఏర్పాటు చేసిన గుడిసె ఇల్లు, పల్లె అందాలు, పంట పొలాలు, చెరుకు గడలు, భోగి మంటలు, బొమ్మల కొలువు, గొబ్బెమ్మల సందడి సంక్రాంతి పండుగ విశిష్టతనుచెప్పకనే చెప్పినట్లు వివిధ రకాల సెట్టింగులు, ముగ్గుల పోటీ రంగవల్లుల ఆనందం, హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసం తల్లి తండ్రులకు రంగవల్లుల పోటీ, పతంగుల కోలాహలం, పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణంతో సందడి సందడిగా కొలువైంది. భోగిపళ్ళతో చిన్నారులను దీవించడం, కోలాటం తో నృత్య ప్రదర్శన, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థుల అలంకరణలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ జువ్వాడి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ అన్ని సంస్కృతులను విద్యార్థులకు తమ పాఠశాలలో పరిచయం చేస్తామని అన్నారు మతాల పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు జువ్వాడి మోనిక, హరిచరణ్ రావు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మండల బిజెపి అధ్యక్షునిగా మల్లేశం నియామకం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల బిజెపి అధ్యక్షునిగా గాజుల మల్లేశంను నియమిస్తూ చినట్లు పార్టీ ఎన్నికల అధికారి కాశం వెంకటేశ్వర్లు తెలిపారు, పార్టీ అధ్యక్ష పదవి కోసం పలువురు పోటీ పడినప్పటికీ మండల బిజెపి అధ్యక్షుడు,జిల్లా, రాష్ట్ర నాయకులు, బూత్ కమిటీల అభిప్రాయాల మేరకు మల్లేశం నియమించినట్లు తెలిపారు

# రాజన్న ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు ప్రారంభం

రాజన్న గుడికి రంగులు వేసేందుకు ఫైర్ ఇంజన్‌తో శుభ్రం చేస్తున్న ఫైర్ సిబ్బంది

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో వచ్చే నెల 25, 26, 27 తేదీలలో మూడు రోజులపాటు జరిగే మహాశివరాత్రి జాతరకు రాజన్న ఆలయం ముస్తాబౌతుంది. ఏర్పాటులో భాగంగా దేవాలయ పరిసరాల్లో చలువ పందిళ్ళు వేస్తున్నారు. అలాగే, వేములవాడ ఫైర్ సిబ్బంది రాజగోపురం, ఆలయంలోని గోపురాలను నీటితో శుభ్రం చేస్తున్నారు. అనంతరం రాజగోపురం తో పాటు అన్ని గోపురాలకు రంగులు వేస్తారు. మహాశివరాత్రి కంటే వారం రోజుల ముందు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు చెబుతున్నారు.





# రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజెపి మండల అధ్యక్షుల నియామకం

వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షునిగా రాపల్లి శ్రీధర్ నియామకం

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని బిజెపి మండల అధ్యక్షులను శనివారం వేములవాడలో నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ భీమేశ్వర గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ నూతన మండల అధ్యక్షులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీధర్, రూరల్ మండల అధ్యక్షుడిగా పరమేష్, అర్బన్ మండల అధ్యక్షుడుగా బుర్ర శేఖర్ గౌడ్, కోనరావుపేట మండల అధ్యక్షునిగా బాలజీ, చందుర్తి మండల అధ్యక్షునిగా విజయేందర్, కథలపూర్ మండల అధ్యక్షునిగా మారుతి, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడిగా శ్రీధర్ రావు, వీర్నపల్లి మండల అధ్యక్షునిగా లక్ పతి నాయక్, వీరితోపాటు జిల్లా కౌన్సిలింగ్ సభ్యులను కూడా నియమించినట్లు ఎన్నికల పర్యవేక్షకులు గోపు బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు కుమ్మరి శంకర్, రేగుల మల్లికార్జున్, బండ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి చందుర్తి మండల అధ్యక్షులుగా విజేందర్

**చందుర్తి జనవరి 11 ప్రభాతవార్త:**



చందుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా మొకిలే విజేందర్ ఎన్నికయ్యారు. మండల బిజెపి పార్టీ అధ్యక్ష పదవికి ఆరుగురు దరఖాస్తు చేసుకోగా మండలంలోని ఎన్గల్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మొకిలే విజేందర్ కు అధ్యక్ష పదవి దక్కింది, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ నూతన అధ్యక్షులు విజయేందర్ కు నియామక పత్రం అందజేసి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు విజయేందర్ మాట్లాడుతూ చందుర్తి మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు, తన నియమకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా నాయకులు నాయకులు కుమ్మరి శంకర్, రేగుల మల్లికార్జున్, బాలరాజ్, కొలె కిష్ట స్వామి,మార్త సత్తయ్య,చంటి మహేష్,సిరికొండ శ్రీనివాస్, రాకేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా పాలనలో ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు

**చందుర్తిజనవరి 11: ప్రభాతవార్త :**



ప్రజా పాలన అంటే ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చెయ్యడమేనా అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు.125 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ఇలాంటి పనులు చేయడం శోచనీయమన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువన గిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైన కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని ఎల్లయ్య తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రతిపక్షాలతో పాటు ప్రశ్నించే గుంతలపై భౌతిక దాడులు చేసే నూతన సంస్కృతికి బీజం వేసిందని మండిపడ్డారు. ఎన్నుకున్న ప్రజలతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాల పైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. గత పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని, ప్రజాస్వామ్యంలో దాడులకు తావులేదని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలని హితువు పలికారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై తక్షణమే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య మాజీ ఏఎంసీ చైర్మన్ దప్పుల అశోక్, నాయకులు బైరగోని రమేష్, సంటి బాబురావు, దుమ్మ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులుగా రేపెల్లి శ్రీధర్ నియమకం

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అధ్యక్షతలో



రానున్న మున్సిపల్ ఎన్నికల బలోపేతం లక్ష్యంగా వేములవాడ పట్టణం కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు, డాక్టర్ రాపెల్లి శ్రీధర్ ను పట్టణ అధ్యక్షులు గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఇంత బాధ్యత ఉంచి నా నియామకానికి సహకరించిన పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, చెన్నమనేని వికాస్ బాబు, కుమ్మరి శంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా నాయకులు, అసెంబ్లీ కన్వీనర్ మార్తా సత్తయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోలా కృష్ణ మూర్తి, ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, బండ మల్లేశం, వైభవ్, బాలరాజు పాల్గొన్నారు.

## చాయ్ కేఫ్ ప్రారంభించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ సాయి బాబా టెంపుల్ ముందు శ్రీ అద్య పల్లెటూరి చాయ్ కేఫ్ ప్రారంభించారు కిరణ్ మరియు వారి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి




## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులతో పాటు మరమగ్గాల కార్మికుల సంక్షేమం కోసం చేనేత అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా నేతన్న పొదుపు, నేతన్న భద్రత ,నేతన్న భరోసా కార్యక్రమాలను ప్రకటించడం పట్ల వేములవాడలో చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు వేములవాడ చేనేత సహకార సంఘం నుండి వేములవాడ, హనుమాజీపేట, మామిడిపల్లి చేనేత సహకార సంఘాలకు చెందిన కార్మికులు ర్యాలీ నిర్వహించి తెలంగాణ చౌక్ లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా సంఘం నాయకులు కొక్కుల నరసయ్య మాట్లాడుతూ నేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేనేత భద్రత, భరోసా, పొదుపు పథకాలను ప్రవేశపెట్టడం హర్షనీయమని అన్నారు. రాబోయే కాలంలో కూడా నేత కార్మికులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మామిడిపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు కొక్కుల చంద్రయ్య, నాగుల పరుష రాములు, పారువెల్ల రాజేశం, తోపాటు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వరాలయంలో శని త్రయోదశి ప్రత్యేక పూజలు

శనీశ్వరుడికి పూజలు నిర్వహించిన భక్తులు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారుఆలయంలో కొలువైన నవగ్రహ మండపంలో శనీశ్వరుడికి అభిషేకములు నిర్వహించి శని దేవునికి భక్తులు తైలంతో అభిషేకాలు చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు, శ్రీ భీమేశ్వర స్వామి వారికి అభిషేకములు నిర్వహించారు. శని త్రయోదశి నాడు శని దేవునికి పూజలు చేస్తే, కుటుంబమంతా పిల్లాపాపలతో సంతోషంగా ఉంటామన్న నమ్మకంతో పూజలు చేసుకున్నట్లు భక్తులు తెలిపారు.

## శనీశ్వరునికి భక్తిశ్రద్ధలతో తైలాభిషేకం నిర్వహించిన భక్తులు


**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

శని త్రయోదశి సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి అనుబంధ దేవాలయం శ్రీ భీమేశ్వర ఆలయంలో నవగ్రహాలకు తైలాభిషేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి హాలిడేస్ నేపథ్యంలో ఆలయాలన్నీ భక్తులతో సందడిగా మారాయి. శనీశ్వరునికి శని త్రయోదశి నేపథ్యంలో పూజలు చేయడం, తైలాభిషేకం చేయడం ద్వారా పుణ్య ఫలాలు లభిస్తాయని అర్చకులు చెబుతున్నారు.

# పెద్దపల్లి జిల్లాలోనే అత్యధికంగా వరి ధాన్యం కొనుగోలు

**మంథని సహకార సంఘం ద్వారా 3.69లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణ**
**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథనిరూరల్ ప్రభాతవార్త :**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని పరిధిలోని (34) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ ఖరీఫ్ 2425 సీజన్ లో 5237 మంది రైతుల నుంచి 3లక్షల69 వేల839.20 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు జరిపి పెద్దపల్లి జిల్లాలోనే ప్రథమ స్థానం లో నిలిచిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఖరీఫ్ 2425సీజన్ లో మంథని ఏఎంసి, గుంజపడుగు, పవర్ హౌస్ కాలనీ, పుట్టపాక, నాగారం, విలోచవరం, ఎక్లాస్ పూర్, ఖానాపూర్, గోపాల్ పూర్, నాగెపల్లి, వెంకటాపూర్, లక్కేపూర్, మహబూబ్ పల్లి, శ్రీరాంనగర్, గుమ్నూరు, అక్కెపల్లి, మల్లెపల్లి, పోతారం, ఆరెంద, అడవిసోమన్ పల్లి, గంగాపురి, గద్దలపల్లి, చిన్న ఓదాల, బిట్టుపల్లి, గాజులపల్లి, కాకర్లపల్లి, సిరిపురం, నగరంపల్లి, మల్లారం, ఆంగ్లూరు, సూరయ్యపల్లి, కన్నాల, స్వర్ణపల్లి, ఖాన్ సాయిపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సహకార సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు జరిపినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 4983 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో సుమారు రూ.82కోట్ల 39లక్షల 90వేల 656 జమ అయ్యాయని, మిగతా 254మంది రైతుల చెల్లింపులు రూ.3కోట్ల 35లక్షల 41వేల8 వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. అంతేగాకుండా సన్న రకాలు విక్రయించిన రైతులకు క్వింటాళ్ కు రూ.500 రైతుల బ్యాంక్ ఖాతాల్లో అదనంగా జమ అవుతున్నాయని తెలిపారు. వరి ధాన్యం కేంద్రాల నిర్వహణ సజావుగా సాగేందుకు అన్ని రకాల సహకరించిన ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా సహకార శాఖ అధికారి, పౌర సరఫరాల శాఖ డిఎం, డిఎస్ ఓ, వ్యవసాయ శాఖ అధికారి, సహకార శాఖ మానిటరింగ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, రైస్ మిల్లర్లు, హమాలీలు, సంఘ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## కాకతీయ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు

**మంథనిరూరల్ ప్రభాతవార్త:**



మంథని పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పొంగలిని తయారుచేసి అందరికీ పంచినారు. పాఠశాల ఆవరణలో పోషకులకు విద్యార్థులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయగా పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి కోమలత,శ్రావణి, 3016 ద్వితీయ బహుమతి రమాదేవి, శ్వేత,2016 తృతీయ బహుమతి భాగ్యలక్ష్మి,మోనిక,1016 ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి చేతుల మీదుగా నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరిస్తూ పోషకులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ. సంక్రాంతి పండుగ ప్రత్యేకతలను వివరించారు. ఋతువులు మారడం వల్ల వచ్చే పండుగని రైతులు ఆనందంగా జరుపుకునే పండుగ అని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వీకే రవి, పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి,పావని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు

**రామగిరి ప్రభాతవార్త:**



ఆపదలో ఆదుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు గుండారం గ్రామానికి చెందిన కందుల ఓదెలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన కందుల ఓదెలు అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఆయనకు మూడు లక్షల ఎల్ఓసి ప్రభుత్వపరంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దిద్దిల్ల శ్రీధర్ బాబు ఇప్పించడం జరిగింది. కందుల ఓదెలు కు గుండె చికిత్స నిమిత్తం ఎల్ వో సి కోసం మంత్రి శ్రీధర్ బాబుకు దరఖాస్తు చేసుకోగా వెంటనే మంత్రి శ్రీధర్ బాబు స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం 3 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి ఆసుపత్రి సహాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఆదుకున్న తమ కుటుంబానికి సహాయం చేసిన మంత్రి శ్రీధర్ బాబు రుణం తీర్చుకోలేనిదని కందుల ఓదెలు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కార్మికులకు దుప్పట్ల పంపిణీ

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ ప్రాంతంలో నివాసం ఉంటున్న వలస కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి తన సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టకూటి కోసం వేరే జిల్లాల నుండి వలస వచ్చిన కార్మికులు సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి కాంట్రాక్టర్ల వద్ద, తాపీ మేస్త్రి ల వద్ద దినసరి కూలీలుగా పనిచేస్తున్నారన్నారు. చిన్న చిన్న కుటీరాలు ఏర్పాటు చేసుకుని వాటిలో జీవనం సాగిస్తూ ఎండ, వాన,చలికి, ఇబ్బంది పడుతూ ఉండటం వలన నా వంతు సహాయంగా కొంతమందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇలా చాలామంది కనీస సౌకర్యాలు లేక వలస కార్మికులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేతి బోరు మరమ్మతు

**రామగిరి ప్రభాతవార్త:**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని ఆలయం వద్ద చెడిపోయి ఉన్నటువంటి చేతి పంపును కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ ఆధ్వర్యంలో శనివారం మరమ్మత్తులు చేయించారు. బేగంపేట గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ సమీపంలో గల చేతి బోరు పంపు చెడిపోయిన విషయాన్ని గ్రామస్తులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ దృష్టికి తీసుకుపోగా స్పందించిన దాసరి శివ మెకానిక్ ని పిలిపించి మరమ్మత్తు చేయించి సమస్యని పరిష్కరించారు. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల సంజీవ్, రంగం సతీష్ ,అంకతి కుమార్, నాంపల్లి శ్రీనివాస్ ,ఊదరి గంగరాజు ,ఊదరి రాయమల్లు ,చిటికెల కుమార్ లు పాల్గొన్నారు.

## జెకెప షోటోకాన్ కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్

**మంథని ప్రభాతవార్త:**



మంథనిలో శ్రీ లక్ష్మి భారతి ఫంక్షన్ హాల్ షోటోకాన్ కరాటే ఇన్ స్ట్రక్టర్ క్యోద్ర నాగరాజు ఆధ్వర్యంలో శనివారం 44 విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టు నిర్వహించటం జరిగింది. అత్యధిక ప్రతిభను కనబరచిన విద్యార్థులకు 5 జూనియర్ రెడ్, 15 ఎల్లో బెల్ట్, 6 ఆరెంజ్ బెల్ట్ , 5 గ్రీన్, 5 బ్లూ, 4 పర్పుల్, 4 బ్రౌన్ బెల్టులు, ప్రశంసాపత్రం ప్రదానం చేయటం జరిగింది. గ్రేడింగ్ టెస్ట్ కి ముఖ్య అతిథులుగా వచ్చిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చెర్మన్ శ్రీపతి బాణయ్య, కన్సిలర్ వి కె రవి, మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ అజీమ్ ఖాన్, కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో హర్షత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసినారు. కరాటే వలన క్రమ శిక్షణ, శరీర దృఢత్వం, ఆత్మ రక్షణకు కరాటే దోహద పడుతుంది అని అన్నారు. అలాగే ఈ రోజుల్లో మహిళలు ప్రత్యేకంగా కరాటే ఆత్మ రక్షణ కొరకు నేర్చుకోవాలని చెప్పటం జరిగింది. గ్రేడింగ్ టెస్టు కి షోటోకాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానయ్య, పర్యవేక్షించారు.సీనియర్ మాస్టర్ పర్శా బక్కయ్య, శంకర్, అభినందించారు.

## ఓసిపి 2 లో కార్మికులకు విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలి

**రామగిరి ప్రభాతవార్త:**

రామగిరి మండలం లోని సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ పరిధిలోని ఓసిపి2లో కార్మికుల కోసం విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని కార్మికులు అధికారులకు శనివారం వినతిపత్రం సమర్పించారు. పనులు చేసి అలసిపోయిన వేళ విశ్రాంతి భవనంలో సేద తీర్చుకునేందుకు గాను తప్పకుండా విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని వారు గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట రమణ, గని మేనేజర్ రామారావు, సంక్షేమ అధికారి మురళిలకు వినతిపత్రం సమర్పించారు. కార్మికుల వినతిపత్రాన్ని స్వీకరించి విశ్రాంతి భవన ఏర్పాటుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## నేడు మంథనిలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**మంథని ప్రభాతవార్త :**

సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఆదివారం నుండి మంథనిలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు మారుపాక నటరాజ్, తేజ పటేల్, మారుపాక పవన్, ఇఫ్తాకర్, లకాన్, రితేష్, బానేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని ప్రథమ బహుమతి 30, 000, ద్వితీయ బహుమతి 15, 000 క్రికెట్ జట్టుకు ఎంట్రీ ఫీజు 1500 ఉంటుందని వారు తెలిపారు. ఆసక్తి గలవారు 9441603990, 7337563437 నెంబర్ లను సంప్రదించగలరని వారు సూచించారు.

## విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర

**మంథనిరూరల్ ప్రభాతవార్త:**



మంథని మండలంలోని కాకర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన, విహార యాత్రలో భాగంగా పెద్దపల్లి ఓపెన్ జిమ్, పార్క్, ధర్మపురి, కోటి లింగాలకను సందర్శించి బోట్ జర్నీ చేశారు. విజ్ఞానాన్ని, వినోదాన్ని నేటి పిల్లలకు మేళవింపు చేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కోట లక్ష్మణ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు లావుడ్య రమేష్,గ్రామ యువకులు పైడాకుల మహేందర్, సంతోష్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు పలకలు బలపాలు పంపిణీ

**మంథనిరూరల్ ప్రభాతవార్త:**

మంథని మండలంలోని కాకర్లపల్లి అంగన్వాడి స్కూల్ పిల్లలకు మెండే మల్లమ్మ రెండో వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు మెండే రాజయ్య దంపతులు శనివారం అంగన్వాడి పిల్లలకు పలకలు బలపాలు పంపిణీ చేసినారు. గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గాదె మల్లేశ్వరి, ఆశ వర్కర్ తాటి శ్వేత, స్రవంతి పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించాలి

ఎస్సై చిర్ర సతీష్
గొల్లపల్లి ప్రభాతవార్త :



రోడ్డు భద్రత మాసం సందర్భంగా మండల కేంద్రంలో వ్యాపారులతో ఎస్సై చిర్ర సతీష్

సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలు ట్రాఫిక్ సమస్య పరిష్కారం గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని వాహనదారులు బయటకు వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు ట్రాఫిక్ నియమాలు పాటించాలని తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అన్నారు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని దానికి బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. మండల కేంద్రంలో వ్యాపారస్తులు రోడ్డు పైన బోర్డులు ఏర్పాటు చేయడం వ్యాపార సరుకులు రోడ్డు వరకు పెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య పెరుగుతుందని తద్వారా వాహన ప్రమాదాలు జరుగుతాయని వాహనాలు , ఆటోలు రోడ్డుపై పార్క్ చెయ్య కుండా చూడాలని వ్యాపార సముదాయలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు వ్యాపారస్తులు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, కానిస్టేబుల్ లు వేణు, తిరుపతి, సుదర్శన్ వ్యాపారస్తులు పాల్గొన్నారు

## ఇమ్యూనైజేషన్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని రాపల్లి లో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు అందిస్తున్న సెంటర్ ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాపల్లి గ్రామంలో ప్రతినెల రెండవ, శనివారాలలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు అందిస్తుండగా రెండవ శనివారం రోజున జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇమ్యూనైజేషన్ రిజిస్టర్‌ను పరిశీలించారు. పిల్లలు, శిశువులకు షెడ్యూల్ ప్రకారం అవసరమైన టీకాలు అందేలా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీల వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో ఉన్న టిబి, బిపి పేషంట్ల వివరాలు తెలుసుకున్నారు వారికి ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు. శ్రీధర్ ,డాక్టర్ వై శ్రీకాంత్ గొల్లపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి, హెల్త్ సూపర్వైజర్ ఎన్ నరేందర్, ఆరోగ్య కార్యకర్తలు టి దేవేంద్రమ్మ, టి పుష్పలత, ఆశ వర్కర్లు డి సుజాత ఎం లావణ్య పాల్గొన్నారు

## బీసీ.సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ గా తిరుమల ప్రమోద్ గౌడ్

ఎండపల్లి,ప్రభాత వార్త:



జాతీయ బీ.సీ. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు, మండలం,లోని కొండాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యులు తిరుమల ప్రమోద్ గౌడ్ బీ.సీ. సంక్షేమ సంఘం ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి గా నియమిస్తూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండ బేరి నరేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం లో రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గంగం జలజా, జిల్లా ప్రధానకార్యదర్శి భూమి రమణ,జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల స్వామి, తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి తిరుమల ప్రమోద్ గౌడ్ మాట్లాడుతూ, బీ.సీ. లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎదుగుదలకు, చట్ట సభల్లో ఉద్యోగ అవకాశాల్లో బీ.సీ. ల జనాభా ప్రాతి పాధికన రిజర్వేషన్ అమలు కోసం, బీ.సీ.ల అభ్యున్నతి కోసం తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## షటిల్ , వాలీబాల్, విజేతలుగా వెల్గటూర్ జట్లు

వెల్గటూర్, ప్రభాతవార్త :



నెహ్రూ యువ కేంద్రం వెల్గటూర్ వాలీబాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ శనివారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా డిస్ట్రిక్ట్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భూమేష్ విచ్చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, పోటీల్లో 18 వాలీబాల్ టీమ్స్ 10 కబడ్డీ టీమ్స్ పాల్గొన్నారు,, 10 షటిల్ టీమ్స్ జట్లు పాల్గొన్నాయి, వాలీబాల్, షటిల్ టీమ్ ( డబుల్) వెల్గటూర్ జట్టు విజేతలుగా నిలిచాయి రెండవ బహుమతి కబడ్డీ రాపల్లి టీం గెల్చుకుంది ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు, గెలిచిన జట్లకు మెమెంటోలు నెహ్రూ యువ కేంద్రం, సభ్యులు గణేష్, శ్రీకాంత్ రవితేజ వికాస్ ప్రధానం చేశారు

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని కృషి

-ఐజేయు నూతన సభ్యత్వాలు ప్రారంభించిన నక్క లక్ష్మణ్ యాదవ్,నల్లాల కుమార్

ఎండపల్లి,ప్రభాతవార్త:



సమాజంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తమ కలం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారంలో పౌరవ చూపుతున్న కలం కార్మికుల సమస్యల పై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు సంఘం పోరాడుతుందని ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క లక్ష్మణ్ యాదవ్, ఎండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్ లు పేర్కొన్నారు శనివారం, మండలంలోని రాజారాంపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఐజేయు నూతన సభ్యత్వ నమోదు,పునరుద్ధరణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నక్క లక్ష్మణ్ యాదవ్ సమక్షంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండలానికి సంబంధించి నూతన సభ్యత్వ, నమోదు సభ్యత్వ పునరుద్ధరణ సభ్యత్వాలను జర్నలిస్టులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులు సభ్యత్వాలను సద్వినియోగం చేసుకోవాలని, నక్క లక్ష్మణ్ యాదవ్,నల్లాల కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా సభ్యత్వం పొందిన పాత్రికేయులు పాల్గొన్నారు.

## మృత్యువుకు చిరునామాలుగా పాఠశాల బస్సులు

ఎండపల్లి,ప్రభాతవార్త:

మృత్యువు కు చిరునామాలుగా ప్రైవేటు పాఠశాల బస్సులు మారుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ధర్మారం లోని ప్రైవేటు పాఠశాల కు చెందిన బస్సు ఎండపల్లి వైన్స్ వద్ద ఢీ కొన్న ఘటనలో ధర్మారం గ్రామానికి చెందిన పెద్ది రవి, తిరుపతి అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడగా శనివారం సాయంత్రం చికిత్స పొందుతూ పెద్ది రవి మృత్యు వాత పడ్డారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో మండలంలోని చర్లపల్లి గ్రామ కూడలి వద్ద ధర్మారం గ్రామానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొన్న ఘటనలో పెగడపల్లి మండలం దీకొండ గ్రామానికి చెందిన వ్యక్తి మృత్యువాత పడ్డ విషయం విధితమే, తరచు ప్రైవేటు పాఠశాలల బస్సు లతో ప్రమాదాలు చోటు చేసుకోవడం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనలు పాటించకుండా ఫిట్ నెస్ లేని బస్సులు , అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడిపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పాఠశాల బస్సులపై ఆర్టీవో అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడిపితే పిల్లల పరిస్థితి ఏమిటని తదితరులు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా రవాణా, పోలీసు అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా గోదాదేవి కల్యాణం,కుడారై ఉత్సవం

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని పురానిపేట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో ధనుర్మాసం లో వచ్చే 27 వ రోజున ఈ కుడారై ఉత్సవాన్ని జరిపారు ఈ ఉత్సవ విశేషం ఏమీ అనగా శ్రీ రంగ నాయుని సేవించడానికై శ్రీ గోదాదేవి ధనుర్మాసం లో ఉత్సవాన్ని ఆచరించి దానిలో భాగం గా 27 వ రోజున ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు ఈ కుడారై ఉత్సవాన్ని1080 గంగాలతో కుడారై పాయసంతో అమ్మవారికి సమర్పించి విచ్చేసినటువంటి ముత్తైదువులకు పసుపు బొట్టు తో పాటు పాయసన్ని ఇచ్చి ఉస్తావాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమ అనంతరం ఆలయంలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యుల చే ఘనంగా శ్రీ గోదా దేవి మాతకు గోదా కల్యాణం కల్యాణం నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిఎస్ఆర్

ఎండపల్లి,ప్రభాతవార్త:

మండలంలోని పాత గూడూరు గ్రామానికి చెందిన గంగాధరి రాజయ్య ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (పిఎస్ఆర్) శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 20 వేల ఆర్థిక సహాయం అందించి, భరోసానిచ్చారు. వారి వెంట నాయకులు, పిఎస్ ఆర్ అభిమానుల ఉన్నారు.

## ఐఎన్‌టియుసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఐఎన్‌టియుసి ఆర్జీ 1 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. యూనియన్ ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు నరసింహారెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీలు లక్ష్మీపతి గౌడ్, అక్రం, వికాస్ కుమార్ యాదవ్, నాయకులు భక్తుల పోచయ్య, గడ్డం కృష్ణ, ప్రభాకర్, సత్యనారాయణ రెడ్డి, ఎంటిసి నాయకులు శంకర్ నాయక్, గుండేటి శ్రీనివాస్, ప్రభాకర్, పుట్ట రమేష్, మండల రమేష్, దార సుశీల, శ్రీనివాస్ తదితరులున్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

కాంగ్రెస్ ఫిషర్ మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్

తంగళ్ళపల్లి,జనవరి 11,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డి పల్లె,మండేపల్లి గ్రామాల్లో సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరుశరాములు,కాంగ్రెస్ ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంలా మారిందన్నారు. అనారోగ్యంతో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ తో ఎంతోమంది మేలు జరుగుతుందన్నారు. ఈ చెక్కుల మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్దిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడులు మైపాల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు హరిక రెడ్డి, శ్రీనివాస్, కళ్లెం శ్రీను, సురేష్, రాఘవరెడ్డి, దేవయ్య, బాల్రెడ్డి, తిరుపతి, రాజు ముందు రమేష్ తదితరులు పాల్గొన్నారు..



## గోసేన మండల అధ్యక్షుడిగా జలపతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన భీమ జలపతిని గోసేన మండల అధ్యక్షుడిగా నియమిస్తూ జగిత్యాల జిల్లా గోసేన అధ్యక్షులు కట్ట శివ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహిస్తానన్నారు జలపతికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## బియ్యం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్‌సింగ్ సతీమణి మనాలీ ఠాగూర్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి, 14వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ ఆధ్వర్యంలో అదే డివిజన్‌కు చెందిన మహమ్మద్ హుస్సేన్ అనే పేద వికలాంగునికి 26కిలోల బియ్యంను శనివారం అందజేశారు. అదేవిధంగా ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్‌సింగ్ సతీమణి మనాలీ ఠాగూర్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చితబోయిన రాజకుమార్, కన్నూరి శంకర్, అంజి, సాయితేజ, సాయి పాల్గొన్నారు.

# రుణమాఫీ పూర్తిగా అయిందని నిరూపిస్తే రాజీనామా చేస్తా

**- నా పోరాటం సీఎం రేవంత్ రెడ్డితోనే**
**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ లోని 106 గ్రామ పంచాయితీలలో రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశారని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని ఆయన ఇంటిలో విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజల కోసం ఇచ్చిన ప్రభుత్వ హామీలు నిలబెట్టుకోవాలని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే నాపై 30 కేసులు పెట్టారని, అయినా ప్రజల కోసం తగ్గనని హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఇప్పటి వరకు నాపై ప్రభుత్వం 30 కేసులు పెట్టించిందని, అసెంబ్లీలో, బయట ప్రభుత్వాన్ని అడుగుతూనే ఉంటానని అన్నారు. ఖమ్మం కు నీళ్లు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంలోని కల్వల ప్రాజెక్టుకు నీరు ఎందుకు ఇవ్వదని అన్నారు. ప్రభుత్వం నీరు ఇవ్వడానికి ముందుకు రాకపోతే రైతులతో కలిసి గేట్లు ఎక్కుతానని అన్నారు. నాడు కేసీఆర్ ప్రతి రైతుకు రైతు బంధు అందించారని, కానీ రేవంత్ సీఎం అయి సంవత్సరం అయ్యింది, రైతులకు ఒకసారైనా రైతుబంధు వేశారా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎకరానికి 15 వేలు ఇచ్చేంత వరకు సీఎం రేవంత్ రెడ్డి ని వదిలేది లేదనీ, 20 ఎకరాలు ఉండి వ్యవసాయం చేసే వారు ఉన్నారని అన్నారు. కమిషన్ లు తీసుకోవడానికి డబ్బులు ఉంటాయి కానీ రైతు బంధుకు ఉండవా, కేసీఆర్ అధికారంలో ఉన్నపుడు టంచనుగా రైతు బంధు పడేది, 24 గంటలు విద్యుత్ ఉండేదని అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని అన్నారు. పోలీసులతో నా పోరాటం ఏమీ లేదని పోరాటమంతా సీఎం రేవంత్ రెడ్డి తోనేనని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు ముక్క రమేష్, పాల కిషన్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గందే శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, ఎండి. ఇమ్రాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను సమాజంలో అందరితో సమానంగా చూడాలి

- దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, చెవిటి మిషన్ల పంపిణీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** దివ్యాంగులను సమాజంలో అందరితో సమానంగా చూడాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలిమికి క్యాంప్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రైట సైకిళ్ల, చెవిటి మిషన్లను పంపిణీ చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 19 లక్షలకు పైగా వ్యయంతో స్థానికంగా ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన సైకిళ్లు, చెవిటి యంత్రాలను అందిస్తున్నామని ఆయన అన్నారు. దివ్యాంగుల నిర్ధారణ ద్వారా పర్సంటేజీ ఆధారంగా వారికి కావలసిన పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిడబ్ల్యూఓ వేణుగోపాల్ రావు, రామగుండం సిపిడిఓ అలేఖ్య పటేల్, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, డిసి పోషణ్ అభియాన్ అనిల్ కుమార్, డిసిపిఓ కమలాకర్, సిఎ సాక్కి స్వప్న తదితరులున్నారు.



# సాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి ప్రభాతవార్త:**



రైతుల సంక్షేమం కోసం సాగునీటి సమస్య విషయంలో శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం లోని దమన్నపేట,రాజారం, జైన గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి నదిలో ఎస్సారెస్పీ నీటిని వదిలిపెట్టాలని తాను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో కలిసి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, 1 టీఎంసీ నీటిని గోదావరి నదిలోకి విడుదల చేయాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. అందుకు స్పందించిన మంత్రి నీటి విడుదలకు అధికారులను ఆదేశించడంతో ఈరోజే నీటిని విడుదల చేస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మేడారం రిజర్వాయర్ నుండి అప్పటి మంత్రి హరీష్ రావు సిరిసిల్ల కు సిద్దిపేటకు తరలించగా అదే సమయంలో. మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ప్రేక్షక పాత్ర వహించారని విమర్శించారు. పదేళ్ల అధికారంలో రోళ్ళ వాగును పూర్తి చేయలేకపోయారని , అధికారం పోయాక రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఎద్దేవ చేశారు. రోళ్ల వాగు పనులు పూర్తి చేసి , రైతులకు శాశ్వతంగా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్, చిలుమల లక్ష్మణ్, మహేందర్, ఎన్నం మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:**



ప్రజల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు . మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. దాదాపు రూ. 1 కోటి 56 లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రారంభోత్సవము చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని , గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఆయుష్మాన్ భారత్ లాంటి గొప్ప పథకం పేద ప్రజలకు ఒక వరమన్నారు . హాజరయ్యారు. అనంతరం దవాఖాన ఆవరణ, ఇన్ పేషెంట్ గదులు, ఓపీ గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బీపీ చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ , అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, మెడికల్ ఆఫీసర్ శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారిపై అక్రమ కేసులా....?

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**కమలాపూర్, ప్రభాత వార్త:**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను డైవర్ట్ చేస్తూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నాడు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 70 లక్షల 8 వేల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను 70 మంది లబ్ధిదారులకు, 20 లక్షల 15 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను 84 మంది లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... 70 మంది నా ఆడబిడ్డలకు తులం బంగారం ఎప్పుడు ఇస్తావని ప్రశ్నించారు. ఏడాది గడిచిన ఇప్పటి వరకు ఒక్కరికి తులం బంగారం ఇవ్వలేదని, ఓట్ల కోసమే హామీ ఇచ్చానని సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకోవాలన్నారు. మహా లక్ష్మి పథకం తో మహిళలకు 2500 ఇస్తామని అని చెప్పి ఇప్పటివరకు ఎందుకు దానిపై మాట్లాడటం లేదని అన్నారు. ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే వారి ఉసురు తగులుతుందన్నారు. పల్లెల్లో తిరుగుతుంటే కెసిఆర్ ను అనవసరంగా పోగొట్టుకున్నాం బిడ్డ అని తనతో చెప్పుకుంటూ కంటతడి పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చల్మెడ



**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ను శనివారం ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ లో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేము లవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రసాదం అందజేసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు..

# మానసిక ఉల్లాసానికి వ్యాయామం అవసరం

**డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మానసిక ఉల్లాసానికి వ్యాయమం అవసరమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. రాజ్యసభ ఎంపీ సంతోష్ కుమార్ మంజూరు చేసిన నిధులు రూ.5 లక్షలతో మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో కొండస్వామి దేవస్థానం ఆవరణలో నిర్మించిన ఓపెన్ జిమ్ ని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువకులకు ఓపెన్ జిమ్ ఎంతో ఉయోగకరమని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి , ఫ్యాక్టరీ చిట్టాపూర్ శితిదిళీ చైర్మన్ నేరళ్ల మోహన్ రెడ్డి , కొండస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, బండి ప్రశాంత్ , నక్క శివ , పాలెపు రాజేష్ , అల్వాల నర్సయ్య. గ్రామ నాయకులు పుల్ల జగన్ , ముదాం నర్సింలు , డాకురి వెంకటేష్ , రంగు మహేష్ , బ్బద్ద రాజేష్ , అంజయ్య , రమేష్ , రాజారెడ్డి, తిరుపతి , రాజెందర్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం జిల్లాలోని క్యాంపుకార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆర్డీవోలు, ఎస్డీసీలు, సంబంధిత జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లతో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు (రేషన్‌కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తఆహార భద్రతకార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని, క్రియాశీల పాత్రను పోషించాలని పేర్కొన్నారు.

**-రైతు భరోసా పథకం..:**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు రూ.6వేల చొప్పున రెండు విడతలుగా రూ. 12వేల భూభారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో ఈ భూముల వివరాలను సేకరించాలని, 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈయోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

**-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం..:**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపథకంకింద భూమిలేని వ్యవసాయకూలి కుటుంబానికి రూ.6వేల చొప్పున రెండు విడతలుగా రూ.12వేల నగదుసాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20రోజులు ఉపాధిహామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**-కొత్త రేషన్ కార్డులు..:**

కొత్తఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (1,78,000) గృహాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

**- ఇందిరమ్మ ఇళ్ల పథకం..:**

ఇందిరమ్మ ఇళ్లపథకం కింద జీఓ నంబర్ 7ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో సర్వే చేసిన దానిలో మొత్తం (32,448) కుటుంబాలను అర్హులుగా గుర్తించామని పేర్కొన్నారు. ఇందుకోసం ఈ నెల 18లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ జూమ్ సమీక్షలో జనగామ ఆర్డీవో గోపీరామ్, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్స్ మన్యంకొండ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్‌లు, పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## -- చేనేత ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె గుణసాగర్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మికులకు శుభవార్త తెలిపి వారి జీవితాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి యావత్ చేనేత (నేతన్నల )బిడ్డల తరపునా వ్యక్తిగతం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి చేనేత పద్మ సమైక్య రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కరీంనగర్ జిల్లా చేనేత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి గాదె గుణసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. త్రిఫ్ట్ పథకాన్ని ఫిబ్రవరి 1 వ తేదీనుండి అమలు జరిగేలా జిఓ పునః ప్రారంభిస్తూ ఇచ్చినందుకు, త్రిఫ్ట్ పథకంలో ఉండి మగ్గం నేస్తున్నా చేనేత కార్మికులకి వయస్సు తో సంబంధం లేకుండా 5 లక్షల భీమా వర్తింప చేస్తున్నందుకు,



నేతన్నకు భరోసా కార్యక్రమం ద్వారా మగ్గానికి 24 వేలు, నేత కార్మికునికి 18 వేలు, అనుబంధ పనులు చేసే కార్మికులకు 6 వేలు సంవత్సరానికి ప్రకటించి చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మా కార్మికుల విన్నపాలు విని ముఖ్యమంత్రి కి వివరించి ఈ పథకాలు ప్రవేశపెట్టుటకు కృషి చేసిన మంత్రి కొండా సురేఖకి కృతజ్ఞతలు తెలిపారు. ఇంత మంచి పథకాలకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత పద్మశాలి సమాజ అండగా ఉంటుందని ఆయన అన్నారు.

# పార్టీ కోసం పనిచేసే నాయకులకు పదవులు ఇవ్వాలి

## -- అధిష్టానాన్ని కోరిన బిజెపి నాయకులు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు మాత్రమే పార్టీ పదవులు ఇవ్వాలని కమలాపూర్ మండల బీజేపీ



నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేస్తున్న వ్యక్తులను నియమించవద్దని వారు పార్టీ నాయకత్వాన్ని కోరారు. కమలాపూర్ లోని కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కమలాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎంపిక విషయంలో పార్టీ అధిష్టానం మండల పార్టీకి సంబంధించిన వ్యక్తులతో సంబంధం లేకుండా పేర్లు ఖరారు చేయవద్దని, పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే వారికే పదవి అప్పగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మోటం సంపత్, కొండం శ్రీనివాస్, చేలిక శ్రీనివాస్, రాజేందర్, సమ్మిరెడ్డి, పిల్లి సతీష్, లీడర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి...

## -- కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం కౌశిక్ రెడ్డి పైన దాదాపు 30 తప్పుడు కేసులు నమోదు చేశారని అసత్య ఆరోపణలు చేయడం జరిగిందని, ఆయన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వానికి భేషరతుగా క్షమాపణ



చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ను పేల్చేస్తానని అనగా ఆరోజు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ శాసనసభ్యులుగా ఎన్నికల ప్రచారంలో నియమాలు ఉల్లంఘించినందుకు శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత ఒక శాసనసభ్యులు మాట్లాడే విధంగా కాకుండా అన్ పార్లమెంటరి విధానాన్ని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి పై తప్పుడు ఆరోపణలు చేసి అతడు చట్టాన్ని ఉల్లంఘించినందుకు మాత్రమే అతనిపైన ప్రవర్తన పైననే కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.

# బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా కొలకాని రాజు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట బిజెపి పార్టీ పట్టణ నూతన అధ్యక్షుడిగా కొలకాని రాజును నియమించారు. ఈ సందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ నూతన అధ్యక్షుడిగా నియామకమైన కొలకాని రాజు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి,



బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డికి, జమ్మికుంట బూత్ అధ్యక్షులందరికీ, సీనియర్ నాయకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడం సరికాదు

బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడం సరికాదని రైతాంగానికి సాగునీరు వెంటనే అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ...జగిత్యాల జిల్లా ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు, బి ఆర్ యస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు, మహిళ సోదరిమనులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు...గడిచిన కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు కేటీఆర్ గారిపై ఫార్ములా ఈ రేస్ కేస్ విషయంలో కావాలని అక్రమ కేసులు పెట్టడం, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎదుర్కోవడానికి సిద్ధం అని...కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని.... గ్యారంటీలు, హామీలు అమలు చేయడం లేదు.. తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, టి యస్ ను టి జి గా మార్చడం ఇటువంటి మార్పులే.. రైతు రుణమాఫీ ఇంకా కాలేదు.. రైతు భరోసా ఏది... 15 వేలు ఇస్తామని 12 వేలు ఇస్తామని చెప్పడం... హామీలు, ప్రభుత్వ వైఫల్యం గురించి మాట్లాడుతున్నందున కేటీఆర్ పై అక్రమ కేసులు పెడుతున్నారని...ప్రజల ద్రుష్టి మరలుస్తున్నారని... అని పేర్కొన్నారు... రైతులు నాట్లు వేయడం, కొన్ని ప్రాంతాల్లో నాట్లు అయిపోయినా ఇంకా నీటి విడుదల లేదని... కేసీఆర్ హయాంలో రైతులకు నీటి వసతి గురుంచి రెండు నెలల ముందే సమీక్ష సమావేశము ఏర్పాటు చేసి నీటి విడుదలకు చర్యలు తీసుకునే వారు...రిజార్వయర్లు నింపి దాని ద్వారా చెరువులు, ఎత్తి పోతల పథకం ద్వారా తొందరగా నీళ్లు అందించాలని పేర్కొన్నారు. పెద్దలు జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ కేటీఆర్ గారు సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడటం మంచి పద్దతి కాదని...చెప్పారని దీనికి విద్యాసాగర్ రావు గారు మాట్లాడుతూ పెద్దలు మీరు కూడా సీఎం గారికి చెప్పండి... కేసీఆర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని... మేము మా ప్రభుత్వం అధికారంలో ఉన్న రోజుల్లో ఇటువంటి మాటలు మాట్లాడలేదని... గుర్తు చేశారు...కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత గార్ల గురుంచి అనుచితంగా మాట్లాడితే ఊరుకోబోమని...ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు..కేసీఆర్ గారు తెలంగాణ ను భారతదేశంలో నెంబర్ 1 గా నిలిపారని... తెలిపారు...దావ వసంత సురేష్ గారు మాట్లాడుతూ... కేసీఆర్ గారు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో అప్పటి ఎంపీ కవిత గారు, హరీష్ రావు గారు, కొప్పుల ఈశ్వర్ గారి సహకారంతో రోళ్లవాగు ప్రాజెక్ట్ పునరుద్ధరణ 0.25 టి యం సి నుండి 1.టి యం సి... పెంచడం జరిగిందని... మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు ఎందుకు గుర్తుకు రాలేదు.... రోళ్లవాగు ప్రాజెక్ట్ మరో కమిషన్ ల ప్రాజెక్టు అనడం... మీరు విచారణ చేపట్టండి ఇదివరకే మాజీ మంత్రివర్యులు ఈశ్వర్ పత్రిక ముఖంగా చెప్పడం జరిగిందని... రైతులు నీటి గురుంచి కొట్లాడే పరిస్థితి ఉందని.. రుణమాఫీ కాలేదు.. రైతు భరోసా లేదు.. మహాలక్ష్మి 2500 లేవు, పెన్షన్ పెంపు లేదు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ.. ప్రజల ద్రుష్టి మరల్చాడానికే సీఎం గారి ప్రయత్నమని.. అక్రమ అరెస్టులు, నిర్భందాలు తప్ప ఏమి లేదు అని ఏద్దేవా చేశారు... ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ గట్టు సతీష్, జగిత్యాల రూరల్ ఆయిల్నేని ఆనంద్ రావు, సారంగాపూర్ మండల అధ్యక్షుడు తెలు రాజు,రాయికల్ మండల అధ్యక్షుడు బ్నర్క మల్లేష్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యం రావు, చాంద్ పాషా,నరేష్, వొద్నాల జగన్, రమేష్, చందు, సత్యం తదితరులు పాల్గొన్నారు..

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని బస్టాండ్ కాలనీకి చెందిన దోనుగు రవీందర్ సృజన దంపతుల కుమారుడు దోనుగు హర్షవర్ధన్ అనారోగ్యంతో బాధ పడుతుండగా, తిలక్ నగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పాకలపాటి శాంతి లత కిరణ్ కుమార్ దంపతులు తమ పెళ్లిరోజు సందర్భంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హర్షవర్ధన్ వైద్య ఖర్చులకు ఆయన నానమ్మ మల్లమ్మకు ఆర్థిక సహాయంగా 2500 రూపాయలను అందజేశారు. దాతలు ముందుకు వచ్చి హర్షవర్ధన వైద్య ఖర్చులకు సహాయం అందించాలని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ ౘైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేముల రమేష్, సామాజిక సేవకుడు డాక్టర్ దేవి నర్సయ్య,

## రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రైతాంగానికి సాగునీటి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సాగునీటి సరఫరాలో రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాగు నీటి సరఫరా మేడిగడ్డ, అన్నారం సుందిళ్ళ కుంగిపోయాయి . దీంతో కాళేశ్వరం ద్వారా సాగు నీరు అందించే భారం ఎస్ ఆర్ ఎస్ పి పై పడుతున్నప్పటికి సాగు నీటికీ ఇబ్బంది లేకుండా పది లక్షల ఎకరాలకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కాళేశ్వరం లోటు కనపడకుండా చర్యలు చేపట్టారు. ఖరీఫ్ లో ఉమ్మడి రాష్ట్రం కన్న ధాన్యం అధికంగా దిగుబడి వచ్చింది. వ్యవసాయం, రైతాంగానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది..బీజేపీ ఏ రాష్ట్రంలో కూడా రైతులకు రుణ మాఫీ చేయడం లేదు. రుణ మాఫీ చేయాలనే ఆలోచన కూడా చేయడం లేదు..రైతులను రుణ విముక్తులను చేసేందుకు రుణ మాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు..సాగు యోగ్యమైన భూమి ఎంత మొత్తం అనే పరిమితి లేకుండా, ఏవిధమైన ఆంక్షలు లేకుండా రైతు భరోసా 26 నుండి అమలు చేయనున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు అని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిది కింద రైతులకు ఎంత భూమి ఉన్న కేవలం 6000 మాత్రమే ఇస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎకరానికి 12000 ఇస్తుందని అన్నారు. సాగు నీటికి సమస్య లేకుండా, విద్యుత్ కు కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. ధాన్యానికి రు.500 బోనస్ ఇస్తున్నాం. ప్రతిపక్షాలు రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రోళ్ళ వాగు ఎనిమిదేళ్లుగా పూర్తి కాకపోవడంతో తో సాగు నీటి సమస్య ఏర్పడింది. సాగు నీటి సమస్యను రైతులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కు దృష్టికి తీసుకు రావడంతో సమీక్షించి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కలెక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించి, నీటి విడుదలకు చర్యలు చేపట్టారు. జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గ రైతులను ఆదుకునేందుకు 11,946 ఎకరాల సాగుకు ఒక టీ ఏం సీ నీటి విడుదలకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య బండ శంకర్ పొలాస నందయ్య చలగల రాజేందర్ ఉప్పాల అశోక్ కొత్త మోహన్ స్వామి రెడ్డి పూర్ణచందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు

## ప్రధాని మోడీ పాలనలో అభివృద్ధిలో పరుగులు పెడుతున్న భారత్

బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బల్మూరి వని త

బిజెపిలో 100 మంది చేరిక

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధిలో పరుగులు పెడూతూ అగ్ర దేశాల సరసన నిలుస్తుందని బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బల్మూరి వనిత, రామగుండం కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్ రావు అన్నారు. గోదావరిఖనిలోని బల్మూరి వనిత అమరేందర్ రావు నివాసంలో శుక్రవారం బిజెపి పార్టీలో పలువురు చేరారు. మోస్ట్ బ్యాక్ వార్డు క్లాస్ 36 కుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాదె రాయమల్లుతోపాటు మరో 100 మంది నాయకులు బిజెపిలో చేరగా, వారికి బల్మూరి వనిత కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించడానికి శుభిక్ష పాలన కొనసాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం కార్పొరేషన్ మాజీ ఉపాధ్యక్షులు బూడిద రమేష్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి ఇరుగురాల శివ కుమార్, 7 డివిజన్ బూత్ అధ్యక్షులు అంకర్ భరత్ కుమార్, సీనియర్ నాయకులు ఉప్పలంచి శ్రీనివాస్ తదితరులున్నారు.

## కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

తంగళ్ళపల్లి,జనవరి 11,ప్రభతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేనేత,మరమగ్గాల కార్మికుల,అనుబంధ కార్మికుల సంక్షేమం కొరకు బి.వీ. నెం.3 ద్వారా తెలంగాణ చేనేత అభయ హస్తంలో భాగంగా నేతన్న పొదుపు,నేతన్న భద్రతా,నేతన్న భరోసా 3 పథకాలను అమలు చేయడాన్ని హర్షిస్తూ తంగళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిల చిత్రపటాలకు పద్మశాలి సంఘం నేతలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోర రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు చేయూతనివ్వడం సంతోషకరమన్నారు.కార్మికులకు ఎప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.కార్మికుల కోసం మూడు పథకాలను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలకు పద్మశాలి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మోర రాజు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోనీ),పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపెల్లి ఆనందం,తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు అంకారపు మహేష్,కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు భీమని అశోక్,పద్మశాలి కార్యవర్గ సభ్యులు మ్యాన శంకర్,మ్యాన గంగాధర్,కాంగ్రెస్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, విప్ చిత్రపటాలకు పాలాభిషేకం

పెగడపల్లి, ప్రభాతవార్త;

చేనేత అభయ హస్తం పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల చేనేత కార్మికులు శనివారం సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరు లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చేనేత నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ వల్ల ఎంతోమంది నేత కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. చేనేత కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మూడు పథకాలను అమలు చేయడం సంతోషంగా ఉందని వెల్లడించారు. సీఎం రేవంత్ మరియు ఎమ్మెల్యే విప్ లక్ష్మణ్ కుమార్ కు చేనేత కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు గాజుల గంగ మల్లేశం, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు భోగ గంగాధర్, కోశాధికారి బోగ గోపికృష్ణ, ఉపాధ్యక్షులు గాలిపెల్లి సత్తయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల నర్సయ్య, చేనేత కార్మిక సంఘం నాయకులు మంద నారాయణ, ఎలగందుల జలంధర్, కస్తూరి లక్ష్మీనారాయణ, పెంట అశోక్, సత్యనారాయణ, పోశయ్య, మల్లేశం, మల్లయ్య, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నల కుటుంబాల్లో దీమానింపిన ప్రభుత్వం

కార్మికుల జిల్లా కార్యదర్శి పంతం రవి

సిరిసిల్ల టౌన్, ప్రభావార్త:



నేతన్నల కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కొరకు భవిష్యత్తు భద్రత కొరకు ప్రకటించిన మూడు పథకాల ను తెలంగాణలోని నేతనుల కుటుంబాలు స్వాగతిస్తున్నాయని లాల్ బహుట చేనేత పవర్ లో కార్మికుల జిల్లా కార్యదర్శి పంతం రవి అన్నారు. ప్రధానంగా తెలంగాణలోనే అత్యధిక మంది నేత కార్మికులు నేత పరిశ్రమపై పవర్లను పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న సిరిసిల్లలోని కార్మిక వర్గం ఆసాములు పరిశ్రమ అనుబంధ సంఘాల వారికి ఎంతో లబ్ధి చేకూర్తుందని అన్నారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అన్నీ కూడా ఓట్ల సీట్ల రాజకీయాలు చేశాయని క్షేత్రస్థాయిలో కార్మికుల ఆసాముల కుటుంబాల సమస్యలను పరిశీలించకుండా వారి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే తాత్కాలిక ఉపశమనాలు అందించాయని అన్నారు. సంవత్సర కాలంగా అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రము వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన అందరికీ కుటుంబాల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అవసరమైన పథకాలను తీసుకురావడం చాలా అభినందనీయమన్నారు. ఈ పథకాల తీసుకురావడానికి కృషిచేసిన చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావువేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వము ప్రకటించిన పథకాలు అందరికీ అందాలంటే పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని రంగాల వారికి కూడా చేనేత జౌళి శాఖ కార్డులు ఇవ్వాలని మరియు ఆసాములకు కూడా ఈ పథకం వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ చేనేత సెల్ నాయకులు బండారి అశోక్ , పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మండల సత్యం పవర్ కార్పొరేషన్ జిల్లా అధ్యక్షుడు వేణు తదితరులు పాల్గొన్నారు